# ప్రజాక్షేత్రం

PRAJA KSHETRAM

prajakshetram.in



అతి కొద్ది కాలంలోనే ఆదరణ పొందిన 'ప్రజాక్షేత్రం'
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు
తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని మండలాల వారిగా
నియోజకవర్గాల వారిగా, జిల్లాల వారిగా

**రిపోర్టర్లు కావలెను**

అనుభవం గలవారికి ప్రాధాన్యం ఇవ్వబడును

ప్రజాక్షేత్రం

కాల్ : 9177920459



సంపుటి - 01 | సంచిక - 290 | హైదరాబాద్ | ఆదివారం | 12- 01 -2025 | పేజీలు - 6 | వెల.4/-


## అన్ని రకాల ఆధునిక వసతులతో

# ఆసుపత్రి నిర్మాణం

- నెలాఖరులోగా కొత్త ఉస్మానియా నిర్మాణానికి శంకుస్థాపన
- పలు నమూనాలు పరిశీలించిన సిఎం
- ఉస్మానియాపై అధికారులతో సమీక్ష
- కార్పొరేట్‌కు దీటుగా ఉండాలని రేవంత్ ఆదేశం
- ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన సిఎం



**హైదరాబాద్,ప్రజాక్షేత్రం:**

ఈ నెలాఖరులోగా కొత్త ఉస్మానియా ఆసుపత్రి నిర్మాణానికి శంకుస్థాపన చేసేందుకు వీలుగా చర్యలు తీసుకోవాలని అధికారులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. కొత్త ఉస్మానియా ఆసుపత్రి నిర్మాణంపై శనివారం తన నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులతో సమీక్ష నిర్వహించారు. గోషామహల్ లో ప్రతిపాదిత స్థలానికి సంబంధించిన వివరాలను అడిగి తెలుసు కున్నారు. పోలీస్ శాఖ పరిధిలో ఉన్న ఆ స్థలాన్ని వైద్యఆరోగ్య శాఖకు వీలైనంత త్వరగా బదిలీ చేయాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. రెండు శాఖల మధ్య భూ బదలాయింపు ప్రక్రియ, ఇతర పనులను వీలైనంత త్వరగా పూర్తి చేయాలన్నారు. ప్రతిపాదిత స్థలంలో చేపట్టాల్సిన నిర్మాణాలకు సంబంధించిన నమూనా మ్యాప్ లను అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. అధికారులు సూచించిన మ్యాప్ లలో పలు మార్పులు, చేర్పులను సూచించారు. అన్ని రకాల ఆధునిక వసతులతో ఉండేలా ఆసుపత్రి నిర్మాణం ఉండాలన్నారు సీఎం. రోడ్లు, పార్కింగ్, మార్చురీ, ఇతర మౌలిక సదుపాయాల విషయంలో భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని నమూనాలను రూపొందించాలని సూచించారు. భవిష్యత్తులో రోడ్డు విస్తరణ, ఫ్లై ఓవర్ లాంటి నిర్మాణాలు చేపట్టి నా ఇబ్బందులు తలెత్తకుండా ఉండేలా ముందుచూపుతో డిజైన్లను రూపొందించాలన్నారు. మిగతా 2లో..

# ట్రాఫిక్ జామ్..

- సంక్రాంతికి ఊరెళ్లుతున్న పట్నవాసులు
- జాతీయ రహదారులపై వాహనాల బారులు
- టోల్‌గేట్ల వద్ద గంటలతరబడి క్యూలు
- నగరం నుంచి ప్రత్యామ్నాయా మార్గాల్లో పంపించిన పోలీసులు
- మెట్రో రైళ్లు ఫుల్..బస్టాండ్లు కిటకిట



**హైదరాబాద్/విజయవాడ,జనవరి11ప్రజాక్షేత్రం:**

సంక్రాంతి పండగ సందర్భంగా నగరవాసులు వాహనాల్లో సొంతూళ్లకు క్యూకట్టడంతో.. దాదాపు అన్ని రూట్లలో ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. ఏటా ఇదేతంతు కనిపించినా ఎలాంటి చర్యలు తీసుకోలేదు. దీనికితోడు విజయవాడ రహదారిలో రిపేర్లు కూడా వాహనదారులకు పరీక్ష పెట్టాయి. పెద్ద సంఖ్యలో వాహనాలు రోడ్డెక్కడంతో ఆయా ప్రాంతాల్లో భారీగా ట్రాఫిక్ జామ్ నెలకొంది. శనివారం నుంచి సెలవులు ప్రారంభం కావడంతో ఇటు విజయవాడ, అటు వరంగ్ల, ఇటు నిజామాబాద్రూట్లలో రద్దీ పెరిగింది. సొంత కార్లలో బయలుదేరిన వారికి ట్రాఫక్ జామ్ చీకాకు తెప్పించింది. టోల్‌గేట్ల వద్ద కిలోమీటర్ల మేర వాహనాలు బారులు తీరుతున్నాయి. దీంతో టోల్‌గేట్ల వద్ద రద్దీ లేకుండా పోలీసులు ముందస్తు చర్యలు చేపట్టారు. ప్రత్యామ్నాయ మిగతా 2లో..

# భూభారతితో సమస్యలకు చెక్

- కెసిఆర్ ఇష్టానుసారంతో ధరణి సమస్యలు
- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడి



**నల్గొండ,ప్రజాక్షేత్రం:**

ఇందిరమ్మ ఇళ్లలో గిరిజనులకు అధిక ప్రాధాన్యం ఇస్తామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. తన గెలుపులో గిరిజనుల పాత్ర అధికంగా ఉందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో పది శాతం రిజర్వేషన్లు అమల్లోకి రావడంలో తన కృషి కూడా ఉందని చెప్పారు. రాష్ట్రంలో ప్రతి తండాలో గ్రామపంచాయతీ, అంగన్వాడీ భవనం ఏర్పాటు చేస్తామని తెలిపారు. దేశ మిగతా 2లో..

## అయోధ్య రామ మందిరానికి

# తొలి వార్షికోత్సవం

- అయోధ్యలో బాల రాముడికి అభిషేకం
- ప్రజలకు శుభాకాంక్షలు తెలిపిన ప్రధాని మోదీ

2లో



# త్వరలో ఎమ్మెల్సీ అభ్యర్థుల ప్రకటన

- పార్టీలో పనిచేసిన వారికే పదవులు
- సంక్రాంతి తరవతా మంత్రివర్గ విస్తరణపై స్పష్టత
- దానం నాగేందర్ వ్యాఖ్యలను పరిశీలిస్తున్నాం
- మీడియా సమావేశంలో పిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్

**హైదరాబాద్,ప్రజాక్షేత్రం:**

గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థిని త్వరలో ప్రకటిస్తామని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్‌గౌడ్ వెల్లడించారు. నాలుగు పేర్లు పరిశీలనలో ఉన్నాయని, ఆల్ఫోర్స్



విద్యాసంస్థల ఛైర్మన్ నరేందర్‌రెడ్డి పేరు చాలా మంది చెప్పారని పేర్కొన్నారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో మిత్రపక్షాలకు మద్దతు ఇస్తామని స్పష్టం చేశారు. శనివారం ఆయన గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడారు. ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ వ్యాఖ్యలను పరిశీలించిన తర్వాత నిర్ణయం మిగతా 2లో...

## ప్రింట్ డిజిటల్ రంగాల్లో

# 'ప్రజాక్షేత్రం' ప్రభంజనం

- ప్రభుత్వానికి ప్రజలకు మధ్య సంధానకర్తగా వ్యవహరించాలి
- అనతి కాలంలోనే ప్రజల్లోకి చేరువైన పత్రిక ప్రజాక్షేత్రం
- క్యాలెండర్ ఆవిష్కరించిన ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ

2లో



# కొండపోచమ్మ సాగర్ వద్ద విషాదం

- హైదరాబాద్‌కు చెందిన ఐదురుగు మునక
- సరదాగా వచ్చి డ్యామ్‌లో మునిగి మృతి
- విషయం తెలిసి.. తల్లిదండ్రుల కన్నీరుమున్నీరు

2లో



# 26 నుంచే కొత్త రేషన్ కార్డులు

- మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి.

2లో



## సంక్రాంతి ఛార్జీల

# దోపిడీని సహించం

- ప్రైవేట్ ట్రావెల్స్‌కు మంత్రి పొన్నం హెచ్చరిక

**హైదరాబాద్,జనవరి11ప్రజాక్షేత్రం:**

సంక్రాంతి పండగ సమయంలో ప్రయాణికులను ఇబ్బంది పెడితే సహించ బోమని, బస్సులను సీజ్ చేస్తామని ప్రైవేటు బస్సుల యజమానులను రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పొన్నంప్రభాకర్ మిగతా 2లో..



# నల్లగొండ జిల్లా ఇంటెలిజెన్స్ ఎస్పీ కవితపై వేటు

## - డీజీపీ కార్యాలయానికి అటాచ్ చేస్తూ ఉత్తర్వులు జారీ
## - అక్రమ వసూళ్లు, సిబ్బంది వద్ద చేతివాటంపై ఆరోపణలు



**నల్లగొండ, ప్రజాక్షేత్రం:**

అక్రమ వసూళ్లు, కిందిస్థాయి సిబ్బంది వద్ద చేతివాటం ప్రదర్శిస్తున్నట్లు ఆరోపణలపై నల్లగొండ జిల్లా ఇంటెలిజెన్స్ ఎస్పీ కవితపై వేటు పడింది. గంజి కవితను డీజీపీ కార్యాలయానికి అటాచ్ చేస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. కవిత స్థానంలో శ్రీనివాస్ రావుకు పోస్టింగ్ ఇచ్చారు. సమగ్ర విచారణ అనంతరం కవితపై చర్యలు తీసుకునే అవకాశం ఉంది. అక్రమాలు, వసూళ్లకు పాల్పడుతున్నారని కవితపై ఆరోపణలు ఉన్నాయి. సొంత సిబ్బంది నుండి సైతం భారీగా వసూళ్లు చేసినట్టు ఆరోపణలు వెలువెత్తుతున్నాయి. గత 15 రోజులుగా కవిత అక్రమాలపై రాష్ట్ర నిఘా విభాగం దృష్టి పెట్టింది. రేషన్, గుట్కా మాఫీయా నుంచి అక్రమ వసూళ్లు, కింది స్థాయి సిబ్బంది వద్ద కూడా చేతివాటం ప్రదర్శించినట్టు నిర్ధారణ అయినట్లు సమాచారం. కవిత అక్రమాల్లో ఒక ఎస్ఐ, ముగ్గురు కానిస్టేబుల్స్, ఒక హెడ్ కానిస్టేబుల్ పాలుపంచుకున్నట్టు సమాచారం. ఈ నేపథ్యంలో కవిత షాడో టీమ్ పైనా విచారణ కొనసాగుతున్నట్లు తెలుస్తోంది. పోలీసు ఉన్నతాధికారుల విచారణలో విస్తుపోయే నిజాలు వెల్లడవుతున్నట్లు సమాచారం. నల్లగొండ జిల్లాకు 2017 సంవత్సరంలో డీఎస్పీ కేడర్ అధికారిగా పోస్టింగ్‌పై వచ్చిన గంజి కవిత ఏడేండ్లుగా ఇక్కడే విధులు నిర్వర్తిస్తూ పదోన్నతులు పొంది బదిలీపై వెళ్లకుండా తన పలుకుబడిని ఉపయోగించి తిష్ఠ వేశారు. ఈ క్రమంలో అనేక అవినీతి ఆరోపణలు వినిపిస్తున్నాయి. తన తప్పులను కప్పి పుచ్చుకునేందుకు ఇతర పోలీస్ అధికారులు అవినీతికి పాల్పడుతున్నట్లు మూడు నెలలకు ఒక అధికారిపై రాష్ట్రస్థాయి ఉన్నతాధికారులకు రిపోర్ట్‌లు ఇస్తూ తాను నిజాయితీ గల అధికారిగా వారిని నమ్మించి మన్ననలు పొందుతున్నారని లేఖలో పేర్కొన్నారు. నల్లగొండ, సూర్యాపేట రెండు జిల్లాలకు ఉన్నతాధికారిగా ఉంటూ ప్రభుత్వం నుంచి పోలీస్ సిబ్బందికి వచ్చే అలవెన్స్‌లు, ఇతర గ్రాంట్లను వారికి ఇవ్వకుండా కాజేస్తున్నట్లు ఆరోపించారు. ఇంటెలిజెన్స్ శాఖ నుంచి జిల్లాకు ప్రతి నెలా రూ. 35 వేలు ఎస్ఆర్ రూపంలో రెండు జిల్లాలకు కలిసి రూ.70 వేలు కేటాయిస్తుండగా, గత ఐదు సంవత్సరాల నుంచి సిబ్బందికి ఇవ్వకుండా ఆ అధికారే తీసుకుంటున్నట్లు సమాచారం. నాలుగు సంవత్సరాల క్రితం సదరు ఆఫీసర్‌కు బిడ్డ పుట్టడంతో పుట్టిన రోజు సందర్భంగా ఏటా నాలుగు తులాల చొప్పున ఇప్పటివరకు పదహారు తులాల బంగారం రెండు జిల్లాల సిబ్బంది నుంచి వసూలు చేసినట్లు లేఖలో ఆరోపించారు.

### అయోధ్య రామ మందిరానికి
## తొలి వార్షికోత్సవం

**న్యూఢిల్లీ, జనవరి 11ప్రజాక్షేత్రం:**

అయోధ్యలో కొత్తగా నిర్మించిన రామ మందిరంలో రామ్‌లల్లాను ప్రతిష్టాపన చేసి ఏడాది కావొస్తోంది. ఈ సందర్భంగా అయోధ్యలో ప్రత్యేక వేడుకలను నిర్వహిస్తున్నారు. ప్రధాన వేడుకలు నేటి నుంచి ప్రారంభ మయ్యాయి. మొదట బాలరాముడికి మహాభిషేకం నిర్వహించారు. పంచామృతం, సరయూ నది నుంచి తెచ్చిన పవిత్ర జలంతో అభిషేకం చేశారు. ఈ కార్యక్రమాన్ని తిలకించేందుకు భక్తులు ఉదయం నుంచే ఆల యంలో క్యూ కట్టారు. కాగా, నేటి నుంచి జనవరి 13 వరకూ ఆల యంలో వార్షికోత్సవ వేడుకలు జరగనున్నాయి. బాలరాముడికి అభిషేకం చేస్తున్న వీడియో వైరల్ అవుతోంది. మరోవైపు తొలి వార్షికోత్సవం సందర్భంగా ప్రధాని మోదీ దేశ ప్రజలకు గ్రీటింగ్స్ తెలిపారు. ఎక్స్ అకౌంట్‌లో ఆయన పోస్టు చేస్తూ. భారతీయ సంస్కృతి, ఆధ్యాత్మికతకు గొప్ప వారసత్వంగా ఈ ఆలయం నిలుస్తుందని ఆయన అన్నారు. ఎన్నో శతాబ్ధాల త్యాగాలు, పోరాటాల ద్వారా ఆలయాన్ని నిర్మించినట్లు చెప్పారు. నూతన భారత్‌ను నిర్మించే అంశంలో ఈ దివ్య, భవ్య అయోధ్య రామా లయం దేశ ప్రజలకు ప్రేరణగా నిలుస్తుందని భావిస్తున్నట్లు చెప్పారు.

**ప్రజలకు శుభాకాంక్షలు తెలిపిన ప్రధాని మోదీ**

అయోధ్యలో కొత్త నిర్మించిన రామ మందిరంలో రామ్‌లల్లాను ప్రతిష్టాపన చేసి ఏడాది కావొస్తోంది. ఈ నేపథ్యంలో తొలి వార్షికోత్సవం సందర్భంగా ప్రధాని మోదీ దేశ ప్రజలకు గ్రీటింగ్స్ తెలిపారు. ఎక్స్ అకౌంట్‌లో ఆయన పోస్టు చేస్తూ.. భారతీయ సంస్కృతి, ఆధ్మాత్మికతకు గొప్ప వారసత్వంగా ఈ ఆలయం నిలుస్తుందని ఆయన అన్నారు. ఎన్నో శతాబ్ధాల త్యాగాలు, పోరాటాల ద్వారా ఆలయాన్ని నిర్మించినట్లు చెప్పారు. నూతన భారత్‌ను నిర్మించే అంశంలో ఈ దివ్య, భవ్య అయోధ్య రామాలయం దేశ ప్రజలకు ప్రేరణగా నిలుస్తుందని భావిస్తున్నట్లు చెప్పారు.

### త్వరలో ఎమ్మెల్సీ
## అభ్యర్థుల ప్రకటన

మెదటిపేజీ తరువాయి

తీసుకుంటా మన్నా రు. అందరి రిపోర్టు కేసీ వేణుగోపాల్ వద్ద ఉందన్నారు. పార్టీ నేతలందరూ వచ్చే 20 ఏళ్లను దృష్టిలో పెట్టుకుని పనిచేయాలని గట్టిగా హెచ్చరించారని చెప్పారు. ఈ నెలాఖరుకు పార్టీలో అన్ని కమిటీలు వేస్తామని, పనిచేసిన వారందరికీ పదవులు ఇస్తామని స్పష్టం చేశారు. పనిచేసిన నాయకులకే పదవులు వస్తా యన్నారు. కార్పొరేషన్ పదవుల భర్తీ ఈ నెలాఖరుకి పూర్తవుతుందని తెలిపారు.తెలంగాణ మంత్రివర్గ విస్తరణపై పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ కీలక కామెంట్స్ చేశారు. మంత్రి వర్గ ఎప్పుడు ఉంటోందో తేల్చిచెప్పా రు. అలాగే కాంగ్రెస్‌లో చేరికలు కూడా జోరుగా ఉంటాయన్నారు. గ్యాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థులకు సంబంధించి ప్రకటన ఉంటుందని తెలిపారు. సంక్రాంతి తర్వాత మంత్రివర్గ విస్తరణ చేస్తామని ప్రకటించారు. అలాగే బీఆర్ఎస్ ఎమ్మెల్యేలతో సంప్రదింపులు చేస్తున్నామని.. సంకాంత్రి తర్వాత చేరికలు ఉంటాయని వెల్లడించారు. టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో మిత్ర పక్షాలకు మద్దతు ఇస్తామన్నార న్నారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థిని రెండు, మూడు రోజుల్లో ప్రకటి స్తామని తెలిపారు. ఎమ్మెల్సీ ఎన్నికల కోసం నాలుగు పేర్లు పరిశీలనలో ఉన్నాయని చెప్పారు. అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి, ప్రసన్న హరికృష్ణ, మాజీ అధికారి గంగాధర్ పేర్లు పరిశీలనలో ఉన్నట్లు వెల్లడించారు.కాగా.. గత కొద్దినెలలుగా తెలంగాణ కేబినెట్ విస్తరణపై జోరుగా ప్రచారం జరుగుతున్న విషయం తెలిసిందే. గత ఏడాది డిసెంబర్‌లోనే మంత్రివర్గ విస్తరణ ఉంటుందని అంతా భావించారు. ఈ మేరకు తెలంగాణ కాంగ్రెస్ నేతలు ఢిల్లీకి వెళ్లి హైకమాండ్ పెద్దలతో చర్చలు కూడా జరిపారు. డిసెంబర్‌లోనే మంత్రి వర్గ విస్తరణ ఖాయమని అప్పట్లో మంత్రులు కూడా ప్రకటనలు చేశారు. యితే కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ విదేశీ పర్యటనలో ఉండగా.. ఈ నెలలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా ప్రపంచ ఆర్థిక వేదిక సదస్సులో పాల్గొనేందుకు దావోస్‌కు వెళ్లనున్నారు. ఈ క్రమంలో రేవంత్ పర్యటన నేపథ్యంలో కేబినెట్ విస్తరణ మరింత ఆలస్యం కానుందని కాంగ్రెస్ వర్గాలే చెప్పు కొచ్చారు.

# ట్రాఫిక్ జామ్..

మెదటిపేజీ తరువాయి

మార్గాల ద్వారా వాహనాలను దారి మళ్లించారు. రాచకొండ సీపీ సుధీర్‌బాబు ఆధ్వర్యంలో పండగ రద్దీ నివారణకు చర్యలు తీసుకున్నారు. సంక్రాంతి పండగ నేపథ్యంలో హైదరాబాద్ నగర వాసులు స్వగ్రామాలకు బయలుదేరారు. వరుస సెలవులు ఉండటంతో సొంతూళ్లకు తరలివెళ్లారు. మరోవైపు పండగకు వెళ్లే వారితో మెట్రో రైళ్లలో రద్దీ నెలకొంది. నగరంలోని వివిధ ప్రాంతాల నుంచి ఎల్బీనగర్, మియాపూర్, సికింద్రాబాద్, ఎంజీబీఎస్, జేబీఎస్ తదితర ప్రాంతాలకు చేరుకునేందుకు మెట్రో రైళ్లలో ప్రయాణిస్తున్నారు. మియాపూర్, రాయదుర్గం, జేఎన్టీయూ, అమీర్‌పేట్, ఎంజీబీఎస్, పరేడ్ గ్రౌండ్స్, సికింద్రా బాద్, ఎల్బీ నగర్, ఉప్పల్ తదితర స్టేషన్ల వద్ద రద్దీ నెలకొంది. సంక్రాంతి సెలవులు వచ్చాయంటే చాలు సొంతూళ్లకు పయనమవుతారు. ఈ క్రమంలో.. హైదరాబాద్-విజయవాడ రహదారిపై వాహనాల రద్దీ ఎక్కువగా ఉంటుంది. హైదరాబాద్ నుంచి పల్లెలకు వాహనాలు బారులు తీరాయి. ప్రతీసారి ఉన్నట్లే భారీ వాహనాల రద్దీతో గంటల తరబడి ట్రాఫిక్ నిలిచిపోతుంది. సంక్రాంతి సందర్భంగా సొంత ఊర్లకు పయనమైన వాహనాలతో టోల్ ప్లాజాల దగ్గర వాహనాల రద్దీ కొనసాగుతోంది. గత రాత్రి నుంచి ఇప్పటివరకు కూడా టోల్ గేట్స్ దగ్గర వాహనాల తాకిడి భారీగా ఉంది. జగ్గయ్యపేట దగ్గర చిలకల్లు, నందిగామ దగ్గర కీసర, గన్నవరం దగ్గర పొట్టిపాడు చెక్ పోస్టుల దగ్గర వాహనాల రద్దీ నెలకొంది. దీంతో సాధారణ రోజుల కంటే ఎక్కువ గేట్లను అందుబాటులో తెచ్చి వాహనాలను అనుమతి పంపిస్తున్నారు. రోజుకి సాధారణ రోజుల్లో 15 వేల వాహనాలు టోల్ గేట్ల నుంచి బయటకు వెళ్తుండగా.. ఇప్పుడు పండగ సీజన్ కావటంతో వాటి సంఖ్య 40,000 వరకు ఉంటుందని టోల్ గేట్ సిబ్బంది చెబుతున్నారు. వివిధ మార్గాల నుంచి వస్తున్న వాహనాలతో విజయవాడ నగరంలో ఫుల్ ట్రాఫిక్ జామ్ అవుతుంది.. ఇతర ప్రాంతాల నుంచి విజయవాడ వైపుకు వస్తున్న వాహనాలతో నగరంలోని ప్రధాన రహదారులు కిక్కిరిసి పోతున్నాయి. ఆర్టీసీ బస్టాండ్ ప్రాంతంలో రోడ్డుపై రెండు వైపులా భారీగా వాహనాలు నిలిచిపోతున్నాయి. వారధి వైపు నుంచి గుంటూరు, ప్రకాశం, నెల్లూరు, ఉభయ గోదావరి జిల్లాల వాహనాలు నగరంలోకి వస్తున్నాయి. అదే విధంగా హైదరాబాద్ హైవే నుంచి నగరంలోకి వచ్చి ఉభయ గోదావరి, విశాఖ వైపుకు భారీగా వాహనాలు తరలి వెళ్తున్నాయి. దీంతో వేల సంఖ్యలో వాహనాలు నగరంలోకి రావటంతో ట్రాఫిక్ తో రోడ్లు నిండిపోయాయి. ప్రయాణికులతో హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారిపై శనివారం ఉదయం రద్దీ పెరిగింది. అబ్దులాపూర్‌మెట్ ఓఆర్ఆర్ వద్ద భారీగా ట్రాఫిక్ జామ్ నెలకొంది. అబ్దుల్లాపూర్‌మెట్ నుంచి కొత్తగూడెం వరకు వాహనాలు నెమ్మదిగా కదిలాన్నాయి. చౌటుప్పల్ పంతంగి టోల్ ప్లాజా వద్ద వాహనాలు బారులు తీరాయి. సిబ్బంది 10 టోల్‌బూత్‌ల ద్వారా ఏపీ వైపు వెళ్తున్న వారిని పంపిస్తున్నారు. హైదరాబాద్ వైపు వచ్చే వారిని 6 గేట్ల ద్వారా పంపిస్తున్నారు. చౌటుప్పల్ కూడలిలో అండర్‌పాస్ నిర్మాణ పనుల వల్ల ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. ఆదివారం కూడా రద్దీ మరింత పెరుగుతుంద నే అంచనాలున్నాయి. రద్దీ దృష్ట్యా ప్రత్యామ్నాయ మార్గాలను పోలీసులు సూచిస్తున్నారు. మరోవైపు ప్రయాణికులతో ఎంజీ బీస్, జేబీఎస్, దిల్‌సుఖ్ నగర్ బస్టాండ్లు, ఎల్బీ నగర్ కూడలి రద్దీగా మారాయి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఎన్టీఆర్ జిల్లాలోని కీసర టోల్‌ఎలాజా వద్ద రద్దీ నెలకొంది. దీంతో వాహనాలు నెమ్మదిగా కదులుతున్నాయి. విజయవాడ వైపు వెళ్లే కార్లు, ఇతర వాహ నాలతో నందిగామ వై జంక్షన్ వద్ద ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. వంతెన నిర్మాణం, అనుబంధ సర్వీస్ రోడ్డు నిర్మాణం కారణంగా రద్దీ పెరిగింది.

# కొండపోచమ్మ సాగర్ వద్ద విషాదం

**సిద్దిపేట,జనవరి11ప్రజాక్షేత్రం:**

సిద్దిపేట జిల్లాలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. మార్కూక్ మండలంలోని కొండపోచమ్మ సాగర్ డ్యామ్‌లో పడి హైదరా బాద్‌కు చెందిన ఐదుగురు యువ కులు ప్రాణాలు కోల్పోయారు. నగరానికి చెందిన ఏడుగురు యువకులు శని వారం కొండ పోచమ్మ సాగర్‌కు ఈతకు వెళ్లారు. ఈ క్రమంలో ప్రమాదవశా త్తు వారిలో ఐదుగురు యువకులు నీటిలో మునిగి ప్రాణాలు కోల్పోయారు. మరో ఇద్దరు సురక్షితంగా బయటపడ్డారు. సమా చారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని ఘటనపై ఆరా తీశారు. మృతులు హైదరాబాద్‌కు చెందిన ధనుష్ (20), లోహిత్ (17), దినేశ్వర్ (17), జతిన్ (17), శ్రీనివాస్ (17)గా గుర్తించారు. మృతి చెందిన ధనుష్, లోహిత్ ఇద్దరూ సొంత అన్నదమ్ములు. మృతదేహాలను స్థానిక ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. వారంతా స్నేహితులు కావడంతో సంక్రాంతి పండుగకు సెలవులు వచ్చేయడంతో ఎక్కడికైనా వెళ్లి ఎంజాయ్ చేయాలని భావించారు. అందుకు వారు సిద్దిపేట జిల్లాలోని కొండపోచమ్మ సాగర్ డ్యామ్‌కు బయలుదేరారు. అక్కడా బాగా ఎంజాయ్ చేసేందుకు ఏడుగురు యువకులు తమ తల్లి దండ్రులకు చెప్పి బయలుదేరారు. కానీ అదే వారికి చివరి చూపు అవుతుందని తల్లిదండ్రులు భావించలేదు. సరదాగా గడపడానికి వెళ్లిన వారి వెనకే మృత్యువు ఉందని గ్రహించలేకపోయారు. అనుకున్న విధంగా డ్యాం దగ్గరు చేరుకున్న ఆ ఏడుగురు యువ కులు.. ఈత కొట్టాలని భావించారు. అంతా కలిసి డ్యాంలోకి దిగారు.. ఇంతలో ఏం జరిగిందో తెలియదు ఒకరి ఒకరి తర్వా త డ్యాంలో పడి గల్లంతయ్యారు. వీరు మునిగిపోతున్నట్లు గుర్తిం చిన గత ఈతగాళ్లు వెంటనే రంగంలోకి దిగారు. కానీ అప్పటికే జరగాల్సి నష్టం జరిగిపోయింది. ముందుగా యువకులు గల్లం తయ్యారన్న విషయం తెలిసిన వెంటనే వారి కోసం గజ ఈత గాళ్లు గాలింపు చర్యలు చేపట్టారు. మొత్తం ఏడుగురు యువ కుడు డ్యాంలో పడిపోగా.. వారిలో ఇద్దరు సురక్షితంగా బయట పడ్డారు. మిగిలిన ఐదుగురు యువకులు ప్రాణాలు కోల్పోయా రు. వారి మృతదేహాలను ఒడ్డుకు చేర్చారు గజ ఈతగాళ్లు.వీరి మృతి విషయాన్ని తల్లిదండ్రులకు సమాచారం అందించారు. విషయం తెలిసిన తల్లిదండ్రులు కన్నీరుమున్నీరుగా విలపిస్తు న్నా రు. సరదాగా వెళ్లిన తమ బిడ్డలు విగతజీవులుగా మారడంతో తల్లిదండ్రుల శోకం వర్ణణాతీతం. యువకుల మృతి వార్త తెలిసి ముషీరాబాద్‌లోనూ విషాదఛాయలు అలముకున్నాయి.

# 26 నుంచే కొత్త రేషన్ కార్డులు

**ఖమ్మం,జనవరి11ప్రజాక్షేత్రం:**

కొత్త రేషన్ కార్డుల జారీ విషయంలో కీలక వ్యాఖ్యలు చేశారు మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి. జనవరి 26 నుంచి పేదలందరికీ కొత్త రేషన్ కార్డులు ఇస్తామని అన్నారు. గడచిన పదేళ్లలో ఆశించిన స్థాయిలో అభివృద్ధి జరగలేదని..అభివృద్ధి జరగాలంటే ఇందిరమ్మ రాజ్యంతోనే సాధ్యం అని ప్రజలు కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకొచ్చారని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో ఎక్కడ ఎన్నికలు జరిగితే అక్కడ సంక్షేమ పథకాలు అమలు చేశారని అన్నారు. గత ప్రభుత్వం పీకల వరకు అప్పులు పెట్టిపోయినప్పటికీ జనవరి 26న రైతు భరోసా కూడా ఎకరాకు 15 వేలు ఇవ్వబోతున్నామని అన్నారు పొంగులేటి. భూమి లేని ప్రతి నిరుపేద కుటుంబానికి రెండు విడుతలుగా 12 వేలు కూడా ఆరోజే ఇవ్వాబోతున్నామని అన్నారు. బీఆర్ఎస్ హయాంలో నియమాలు పాటించకుండా కొండలకు, గుట్టలకు రైతుబంధు ఇచ్చారని అన్నారు. కడుబీదవారికి మొదటి ప్రాధాన్యత గా ఇల్లు ఇవ్వాలని నిర్ణయించామని పొంగులేటి అన్నారు.

## అన్ని రకాల ఆధునిక వసతులతో ఆసుపత్రి నిర్మాణం

మెదటిపేజీ తరువాయి

అత్యాధునిక వసతులతో పాటు రోగుల సహాయకులు సేదతీరేందుకు గ్రీనరీ, పార్క్ లాంటి సదుపాయాలు ఉండేలా చూడాలన్నారు. కార్పొరేట్ ఆసుపత్రులకు ధీటుగా అత్యాధునిక వసతులతో ఆసుపత్రి నిర్మాణం ఉండేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. కొత్త ఉస్మానియా ఆసుపత్రి భవనాలు, ఇతర నమూనాలకు సంబంధించి పూర్తిస్థాయి డిజైన్లను రూపొందించాలన్నారు. ఈ నెలాఖరులోగా ఆసుపత్రి నిర్మాణానికి శంకుస్థాపన చేసేందుకు వీలుగా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఈ సందర్భగా గోషామహల్ లో ప్రతిపాదిత స్థలానికి సంబంధించి శాఖల మధ్య భూ బదలాయింపు పక్రియ, ఇతర పనులను వీలైనంత వేగంగా పూర్తి చేయాలని ఆదేశాలు జారీ చేశారు. ప్రతిపాదిత స్థలంలో చేపట్టాల్సిన ఉస్మానియా ఆసుపత్రి, ఇతర నిర్మాణాలకు సంబంధించి నమూనా మ్యాప్‌లను సీఎంకు వివరించిన అధికారులు. పలు మార్పులు, చేర్పులను రేవంత్ రెడ్డి సూచించారు. సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన సీఎం.. ప్రతి ఒక్కరూ ఊరెల్లి నలుగురితో కలవాలి.. ఇక, రాబోయే 50 ఏళ్ల కాలానికి గాను అవసరాలను అంచనా వేసి కొత్త ఆసుపత్రిని నిర్మించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఆసుపత్రికి నలువైపులా రహదారులు ఉండేలని చూడాలన్నారు. చికిత్స కోసం అన్ని జిల్లాల నుంచి ఆసుపత్రికి వచ్చే ప్రజలకు ఎలాంటి ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా కనెక్టివిటీ రోడ్లను డెవలప్ చేయాలని సూచించారు. రోడ్లు, పార్కింగ్, మార్చురీ, ఇతర మౌలిక సదుపాయాలను రూపొందించాలన్నారు. ఈ నెలాఖరులోగా ఉస్మానియా ఆసుపత్రి నిర్మాణానికి శంకుస్థాపన చేసేందుకు వీలుగా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు.

## భూభారతితో సమస్యలకు చెక్

మెదటిపేజీ తరువాయి

చరిత్రలో ఏ రాష్ట్రంలో అమలు చేయని విధంగా భూ భారతి చట్టం రూపు దిద్దుకుంటుదన్నారు. భూ భారతిని గవర్నర్ కూడా ఆమోదించారని చెప్పారు. కేసీఆర్ ప్రభుత్వం ఇష్టారీతిన ధరణి అమలు చేసిందని.. కనీస నిబంధనలు కూడా లేకుండా ధరణి అమలు చేశారని తెలిపారు. ఫిబ్రవరి 15 లోగా భూ భారతి రాష్ట్ర ప్రజలకు అందుబాటులోకి వస్తుందని అన్నారు. 2029లో కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అవుతారని.. తెలంగాణలో కూడా కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. వ్యవసాయ కూలీలకు కూడా ఆర్థిక సాయం ఇవ్వడం గొప్ప విషయమని చెప్పారు. అందరికీ తెల్ల రేషన్ కార్డులు అందిస్తామని ప్రకటించారు. కాంగ్రెస్ ప్రభుత్వం 6 కిలోల సన్న బియ్యం ఇస్తుందని ప్రకటించారు. రాజకీయంగా కూడా అందరికీ సముచిత స్థానం ఉంటుందని తెలిపారు. అటవీ హక్కుల ప్రకారం మిగిలిన గిరిజనులకు భూములు ఇస్తామని మాటిచ్చారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం అందరం కలసి పనిచేయా లని అన్నారు. రాష్ట్రంలో ఆర్థిక ఒడిదుడుకుల కారణంగా ఒకటి రెండు హామీల అమలు ఆలస్యం అయిందని అన్నారు. త్వరలోనే ఎన్నికల సమ యంలో ఇచ్చిన ప్రతి ఒక్క హామీ అమలు చేస్తామని స్పష్టం చేశారు. భూమి లేని నిరుపేద కుటుంబాన్ని ఒక యూనిట్‌గా ఎంపిక చేస్తున్నామని అన్నారు. ఆ కుటుంబం తప్పనిసరిగా ఉపాధి హామీ పనుల్లో పాల్గొని ఉండాలని.. అంతకుమించి నిబంధనలు ఏమీ ఉండవని చెప్పారు. భూ భారతి విషయంలో చాలా పకడ్బందీగా చర్యలు ఉంటాయని అన్నారు. ఏపీ వ్యాప్తంగా రిజిస్ట్రేషన్ల శాఖను ప్రక్షాళన చేస్తున్నామని అన్నారు. ఖమ్మ ం జిల్లాలో వచ్చిన ఫిర్యాదులు ఆరోపణలపై శాఖా పరమైన విచారణ జరుగుతోందని చెప్పారు. 2025 భూ భారతి చట్టంలో ల్యాండ్ అప్పీలు అధారిటీని ప్రత్యేకంగా అమలు జరుపుతున్నామని చెప్పారు. సమగ్ర సర్వేపై త్వరలోనే స్పష్టమైన నిర్ణయం తీసుకుంటామని అన్నారు. 59 జీఓ ద్వారా కోట్లాది రూపాయల విలువైన భూములు పిక్ షర్ట్‌లకు కట్టబెట్టే ప్రయత్నం చేశారన్నారు. కేసీఆర్ ప్రభుత్వంలో 59 జీఓ పేరుతో జరిగిన దోపిడీని అడ్డుకుంటామని చెప్పారు. ఖమ్మం జిల్లాతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా త్వరలోనే చర్యలు ఉంటాయని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు.

## సంక్రాంతి ఛార్జీల దోపిడీని సహించం

మెదటిపేజీ తరువాయి

హెచ్చరించారు. అదనపు ఛార్జీల పేరిట ప్రయాణికులను దోపిడీకి గురి చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని, రెగ్యులర్ ఛార్జీలనే వసూలు చేయాలని ఒక ప్రకటనలో స్పష్టం చేశారు. 'ప్రైవేటు బస్సుల యజమానులు అదనంగా ఛార్జీలు వసూలు చేస్తే ప్రయాణికులు రవాణా శాఖ అధికారుల దృష్టికి తీసుకురావాలి. ఆర్టీసీ అధికారులు రహదారులపైనే ఉండి తనిఖీలు చేపట్టాలి. సంక్రాంతి పండగ నేపథ్యంలో టీజీఎస్ఆర్టీసీ 6,432 ప్రత్యేక బస్సులు నడిపిస్తోంది. అవసరమైతే మరిన్నింటిని నడిపేందుకు ఆర్టీసీ అధికారులు సిద్ధంగా ఉండాలి' అని పేర్కొన్నారు. ప్రయాణికుల నుంచి అదనపు ఛార్జీలు వసూలు చేసే ప్రైవేట్ బస్సులపై కఠిన చర్యలు తీసుకుంటామని రవాణా శాఖ కమిషనర్ సురేంద్రమోహన్ ఒక ప్రకటనలో హెచ్చరించారు. 'పర్మిట్ నిబంధనలను ఉల్లంఘించినా, సరకు రవాణా చేసినా ప్రైవేటు ట్రావెల్స్ బస్సులపై చర్యలు తప్పవు. ఈ విషయమై వారం రోజుల పాటు ప్రత్యేక తనిఖీలు నిర్వహిస్తాం. ప్రైవేటు బస్సులపై ఇప్పటికే 150 కేసులు నమోదు చేశాం' అని వివరించారు.

### ప్రింట్ డిజిటల్ రంగాల్లో
## 'ప్రజాక్షేత్రం' ప్రభంజనం

**హైదరాబాద్ జనవరి 11(ప్రజాక్షేత్రం):**


తెలుగు పత్రికా రంగంలో 'ప్రజాక్షేత్రం'ఒక సంచలనం అని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ అన్నారు. శనివారం హైదరాబాద్ ఉస్మానియా యూనివర్సిటీలో ప్రజాక్షేత్రం 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎలక్ట్రానిక్ మీడియా వేగంతో, ప్రింట్ మీడియా విశ్వసనీయతతో ఎప్పటి వార్తలు అప్పుడే అందించడం ప్రజాక్షేత్రం ప్రత్యేకత అన్నారు. వార్తలను అత్యంత వేగంగా అందిస్తూ ప్రజా సమస్యలపై పోరాటం చేస్తున్న 'ప్రజాక్షేత్రం' డిజిటల్ మీడియాలో సరికొత్త ట్రెండ్ సెట్టర్ గా నిలిచిందని ప్రశంసించారు. పాఠకులకు తాజా వార్తలు అందించాలనే లక్ష్యంతో 'ప్రజాక్షేత్రం'పరిచయం డిజి టల్ ఎడిషన్స్ మీడియా రంగంలో నూతన ఒరవడికి శ్రీకారం చుట్టా యని, ఇదే విధానాన్ని ఇతర సంస్థలు అనుసరించడం సక్సెస్ కు నిద ర్శనంగా చెప్పారు. ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారథిగా ఉంటూ అనేక సమస్యలను కథనాల రూపంలో ప్రచురిస్తూ.. అధికారులు నాయకుల దృష్టికి తీసుకు వస్తున్న ప్రజాక్షేత్రం యాజమాన్యాన్ని ప్రత్యేకంగా అభినందించారు. ఈ క్రమంలో ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా వ్యవహరించాలని ఆయన సూచించారు. ప్రజలకు, పాఠకులకు, యాజమాన్యానికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఆవిష్కరణ కార్యక్రమంలో ప్రజాక్షేత్రం దినపత్రిక ఎడిటర్ కాడిగల్ల ప్రవీణ్ కూమార్, నల్లన్న, స్టేట్ ఇంచార్జ్ రవీందర్, స్టేట్ కోఆర్డినేటర్ శేఖర్, గోపాల్,నరేష్,కొమ్ము శేఖర్, పాల్గొన్నారు.

## కొత్తగా నిర్మించబోయే ఉస్మానియా ఆసుపత్రికి సంబంధించిన

# ప్రణాళికపై అధికారులతో సమీక్షించిన సీఎం రేవంత్ రెడ్డి

**హైదరబాద్,జనవరి 11(ప్రజాక్షేత్రం):**

హైదరాబాద్ నగరంలో కొత్త ఉస్మానియా ఆసుపత్రి నిర్మాణానికి ఈ నెలాఖరులోగా శంకుస్థాపన చేసేందుకు వీలుగా చర్యలు తీసుకోవాలని అధికారులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. కొత్తగా నిర్మించబోయే ఉస్మానియా ఆసుపత్రికి సంబంధించిన ప్రణాళికలపై ముఖ్యమంత్రి తన నివాసంలో అధికారులతో సమీక్ష నిర్వహించారు.గోషామహల్ పోలీస్ స్టేడియంలో ప్రతిపాదిత స్థలానికి సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. పోలీస్ శాఖ పరిధిలో ఉన్న ఆ స్థలాన్ని వీలైనంత త్వరగా వైద్యఆరోగ్య శాఖకు బదిలీ చేయాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు.రెండు శాఖల మధ్య భూ బదలాయింపు ప్రక్రియ,ఇతర పనులను వీలైనంత త్వరగా పూర్తి చేయాలన్నారు.ప్రతిపాదిత స్థలంలో చేపట్టాల్సిన నిర్మాణాలకు సంబంధించిన నమూనా మ్యాప్‌లను అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. అధికారులు వివరించిన మ్యాప్‌లలో ముఖ్యమంత్రి గారు పలు మార్పులు, చేర్పులను సూచించారు. అన్ని రకాల ఆధునిక వసతులతో





ఉండేలా ఆసుపత్రి నిర్మాణం ఉండాలని చెప్పారు. ముఖ్యంగా రోడ్లు, పార్కింగ్, మార్చురీ,ఇతర మౌలిక సదుపాయాల విషయంలో భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని నమూనాలను రూపొందించాలని సూచించారు. భవిష్యత్తులో రోడ్డు విస్తరణ, ఫ్లై ఓవర్ లాంటి నిర్మాణాలు చేపట్టినా ఇబ్బందులు తలెత్తకుండా ఉండేలా ముందుచూపుతో డిజైన్లను రూపొందించాలన్నారు. అత్యాధునిక వసతులతో పాటు రోగుల సహాయకులు సేదతీరేందుకు గ్రీనరీ,పార్క్ లాంటి సదుపాయాలు ఉండేలా చూడాలన్నారు. కార్పోరేట్ ఆసుపత్రులకు ధీటుగా అత్యాధునిక వసతులతో ఆసుపత్రి నిర్మాణం ఉండేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని చెప్పారు.కొత్త ఉస్మానియా ఆసుపత్రి భవనాలు,ఇతర నమూనాలకు సంబంధించి పూర్తిస్థాయి డిజైన్లను రూపొందించాలన్నారు. ఆసుపత్రి నిర్మాణానికి ఈ నెలాఖరులో శంకుస్థాపన చేసేందుకు వీలుగా అవసరమైన చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు.

# స్వామి వివేకానంద 163 జయంతి వేడుకల

- సందర్భంగా శారద హాస్పిటల్ యాజమాన్యం ఆధ్వర్యంలో డాక్టర్ కె ఆర్ ఆర్ ఛత్రపతి వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహణ

**వికారాబాద్ జిల్లా,జనవరి 11 (ప్రజాక్షేత్రం):**

జాతీయ యువజనోత్సవం,163 వ స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని శారద హాస్పటల్,ఎన్నెపల్లి డాక్టర్ కొప్పుల రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో డాక్టర్ కె ఆర్ ఆర్ ఛత్రపతి వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహించడం జరిగింది.ఈ టోర్నమెంట్లో 30కి పైగా టీములు పాల్గొనడం జరిగింది.ఈ టోర్నీ కి ముఖ్యఅతిథిగా డాక్టర్ రాజశేఖర్ విచ్చేసి బాల్ ని సర్వీస్ చేసి టోర్నీని ప్రారంభించడం జరిగింది. తర్వాత ఆయన స్వామి వివేకానంద ఆశయాలను యువత మార్గదర్శకంగా తీసుకుని మంచి బాటలో నడవాలని






తెలపడం జరిగింది,అదేవిధంగా వారు చెప్పిన మార్గదర్శలని ఆయన ఆదర్శంగా తీసుకొని మంచి సేవా కార్యక్రమాలు కూడా చేయడం జరుగుతుందని అయన తెలిపారు.ఎంపైర్స్ గా సురేష్,రాజు,శీను వ్యవహరించడం జరిగింది.ఈ టోర్నీ ఫైనల్ లో శివారెడ్డి పెట్, శారదా మధ్య జరిగిన ఫైనల్ మ్యాచ్ లో శివారెడ్డి టీం విజేతగా నిలవడం జరిగింది.ఈ టోర్నీలో విజేతలు మొదటి విజేత – శివారెడ్డి పేట్ రెండవ విజేత – మా శారద మూడవ విజేత – ఎస్ఐపి కాలేజ్ వికారాబాద్ నాలుగో విజేత – జైదుపల్లి విజేతలుగా నిలవడం జరిగింది. ఈ విజేతలకు ట్రోఫీ మరియు నగదు కూడా ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో మా శారద హాస్పిటల్ డైరెక్టర్ డాక్టర్ కొప్పుల రాజశేఖర్ రెడ్డి ,బిజెపి జిల్లా అధ్యక్షులు కోకట్ మాధవ రెడ్డి ,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సదానంద రెడ్డి, శివరాజ్,కంటెస్టెడ్ ఎమ్మెల్యే నవీన్ కుమార్,చేవెళ్లే పార్లమెంటు కో కన్వీనర్ అమరేందర్ రెడ్డి,బిజెపి స్టేట్ ఐటీ సెల్ కో కన్వీనర్ శ్రీకాంత్, బిజెపి సీనియర్ నాయకులు సుధాకర్ ఆచారి ,సాకేత్ నగర్ కాలనీ ప్రెసిడెంట్ ఉదయ పంతులుగారు,సాకేత్ నగర్ కౌన్సిలర్ అనంతరెడ్డి ,బిజెపి ధార్మిక్ సెల్ కన్వీనర్ మోహన్ రెడ్డి , జాయింట్ కన్వీనర్ రాఘవేందర్,బిజెపి సీనియర్ నాయకులు రాములు,మా శారదా హాస్పిటల్స్ సిబ్బంది, వాలంటరీస్ తదితరులు పాల్గొన్నారు.

# అవినీతి తహసీల్దార్‌ను సస్పెండ్ చేయాలి

- నాకు న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగుతుంది .
- బాధితుడు బోయిని అశోక్

**వికారాబాద్ జిల్లా,జనవరి 11 (ప్రజాక్షేత్రం):**

దుద్యాల మండల తహసీల్దార్ గా 2024 సెప్టెంబర్ లో ఆనందరావు పనిచేసినప్పుడు గౌరారం గ్రామానికి చెందిన నేను బోయిని అశోక్ ముదిరాజ్ తండ్రి సాయప్ప, సర్వే నంబర్ 57/2అ లో విస్తీర్ణం–1.13 గుంటల భూమి మాకు ఉంది.నా తండ్రి మరణానంతరం కుమారునైనా నాకు విరాసత్ చెయ్యడానికి ఆనంద్ రావు నన్ను లక్ష రూపాయలు అడగడం జరిగింది.నా దగ్గర అంతా డబ్బులు నేను ఇచ్చుకోలేనని తహసీల్దార్ ఆనంద్ రావ్ గారికి చెప్పగా, ఆయన అవినీతికి పాల్పడి వేరే వ్యక్తిల నుండి లక్షల రూపాయలు డబ్బులు తీసుకొని సంబంధం లేని వ్యకులకు మా భూమి పట్టాచేసి నాకు నా కుటుంబానికి అన్యాయం చేశాడు.అందుకని ప్రస్తుత పరిగి తహసీల్దార్ గా పనిచేస్తున్న ఆనంద్ రావును వెంటనే సస్పెండ్ చేసి క్రిమినల్ కేసులు నమోదు చెయ్యాలని బాధితుడు కోరారు.నాకు న్యాయం చెయ్యాలని దుద్యాల సిపిఎం,ప్రజా



సంఘాల నాయకులను సంప్రదించానని,ప్రజా సంఘాలు నాకు న్యాయం చెయ్యాలనే వారు,నాకు అన్యాయం చేసిన ఆనంద్ రావు పై చర్యలు తీసుకోమని పోరాడితే,తహసీల్దార్ ఆనంద్ రావు కొంతమంది ఆయన అనుచరులను వాడుకొని నా భూ సమస్య ను పక్కదారి పట్టించే విదంగా స్టేట్ మెంట్స్ ఇప్పియడం సరైనది కాదు.తహసిల్దార్ తమకు చేసిన అన్యాయానికి తహసిల్దార్ పై చర్యలు తీసుకునేంత వరకు ప్రజా సంఘాల సహకారంతో పోరాడుతనని బాధితుడు తెలిపారు.

# అయోధ్య రామ మందిరానికి తొలి వార్షికోత్సవం

- ప్రజలకు శుభాకాంక్షలు తెలిపిన ప్రధాని మోదీ

**న్యూఢిల్లీ,జనవరి 11ప్రజాక్షేత్రం:**

అయోధ్యలో కొత్త నిర్మించిన రామ మందిరంలో రామ్‌లల్లాను ప్రతిష్టాపన చేసి ఏడాది కావొస్తోంది. ఈ నేపథ్యంలో తొలి వార్షికోత్సవం సందర్భంగా ప్రధాని మోదీ దేశ ప్రజలకు గ్రీటింగ్స్ తెలిపారు. ఎక్స్ అకౌంట్‌లో ఆయన పోస్టు చేస్తూ.. భారతీయ సంస్కృతి, ఆధ్మాత్మికతకు గొప్ప వారసత్వంగా ఈ ఆలయం నిలుస్తుందని ఆయన అన్నారు.

ఎన్నో శతాబ్దాల త్యాగాలు, పోరాటాల ద్వారా ఆలయాన్ని నిర్మించినట్లు చెప్పారు. నూతన భారత్‌ను నిర్మించే అంశంలో ఈ దివ్య, భవ్య అయోధ్య రామాలయం దేశ ప్రజలకు ప్రేరణగా నిలుస్తుందని భావిస్తున్నట్లు చెప్పారు.

## ప్రజాక్షేత్రం దినపత్రిక క్యాలెండర్‌ను ఆవిష్కరించిన సి.ఐ వెంకటేష్,డిప్యూటీ తాహ సిల్దార్ మర్రి ప్రదీప్



**కొండాపూర్,జనవరి 11 (ప్రజాక్షేత్రం):**

మండల తాహసిల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తాసిల్దార్ చేతుల మీదుగా అలాగే పోలీస్ కార్యాలయంలో సిఐ,ఎస్సై హరి శంకర్ గౌడ్ తో కలిసి ప్రజాక్షేత్రం దినపత్రిక నూతన సంవత్సర (2025) క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఎప్పటికప్పుడే వార్తలు అందరికీ అర్థమయ్యే పద్ధతిలో అందించడం వల్ల సమాచారం ఎప్పటికప్పుడు తెలిసిపోతుందని అన్నారు.ఈ సందర్భంగా డిప్యూటీ తాసిల్దార్ మర్రి ప్రదిప్ మాట్లాడుతూ ఈ సంవత్సరం ప్రజలకు శుభాలు, జయాలు, సంతోషాలు, సిరిసంపదలతో ఆయూ ఆరోగ్యలు కలగాలని కోరారు.ఈ ఆవిష్కరణలో కొండాపూర్ ఎస్సై హరిశంకర్ గౌడ్,డిప్యూటీ తాసిల్దార్ మర్రి ప్రతిప్,స్థానిక మండల రిపోర్టర్ హెచ్. శేఖర్,రెవెన్యూ సిబ్బంది ఆర్.ఐ మహాదేవ్,ఆంజనేయులు,సాయి కిరణ్, షామా, రమేష్ రెవెన్యూ సిబ్బంది,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి:మంటి రమేష్



**వలిగొండ,జనవరి 11 (ప్రజాక్షేత్రం):**

రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని తెలంగాణ ఉద్యమకారుల జరిగిన సమావేశంలో జిల్లా అధ్యక్షులు క్రిస్టఫర్ రాష్ట్ర కార్యదర్శి మంటి రమేష్ తెలిపారు.ప్రభుత్వం ఉద్యమ కారులకు ఇచ్చిన హామీలు రూ.25 వేల పెన్షన్,250 గజాల ఇంటి స్థలం ఇచ్చి ఆదుకోవాలని వారు అన్నారు.ఉద్యమకారుల జేఏసీ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి గా జేరిపోతుల కరుణాకర్ ను నియమిస్తూ జిల్లా అధ్యక్షులు సంగిశెట్టి క్రిస్టఫర్ నియామక పత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో మహిళా జేఏసీ రాష్ట్ర కార్యదర్శి పిట్టల విజయలక్ష్మి,జిల్లా మహిళా అధ్యక్షురాలు చేర్యాల సుగుణమ్మ,కొత్త రామచంద్రు, పబ్బు లక్ష్మయ్య స్వామి,గంధ మల్ల గోపాల్, మండల కమిటీ మంటి లింగయ్య, మొగిలిపాక నరసింహ,జోగు యాదయ్య, నకరికంటి నరసింహ, నిలబోలు వెంకటేశం భూపతి, రాములు తదితరులు పాల్గొన్నారు.

### గల్ఫ్ సమస్యల పై ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి మాట్లాడటంతో

## తెలంగాణ గల్ఫ్ అసోసియేషన్ హర్షం



**హైదరబాద్, జనవరి 11(ప్రజాక్షేత్రం):**

తెలంగాణ నుండి గల్ఫ్ దేశాలకు ఎక్కువగా నిజామాబాద్,కరీంనగర్, మహబూబ్ నగర్ నుండి ఎక్కువ సంఖ్యలో ఉపాధి కోసం వెళ్లడం జరుగుతుంది, గల్ఫ్ సమస్యను రాజకీయ పార్టీలు ఎన్నికల వరకు మాత్రమే మాట్లాడి ఆ తర్వాత ఊసే ఉండదు.ఆర్మూర్ ఎమ్మెల్యే రాకెష్ రెడ్డి మాత్రం ఎమ్మెల్యేగా గెలిచిన నుండి గల్ఫ్ కార్మికుల సమస్యల పై వివరాలు సేకరించి తను గల్ఫ్ లో అనుభవించిన బాధలను అక్కడ చూసిన పరిస్థితుల పై పలుమార్లు మీడియా ముందు పార్టీలకు అతీతంగా ప్రశ్నించారు.అసెంబ్లీ సమావేశాల్లో ఆర్మూర్ నియోజకవర్గ సమస్యల తో పాటు గల్ఫ్ లో తెలంగాణ ప్రజలు అనుభవిస్తున్న బాధలను,గల్ఫ్ లో అనుకోని పరిస్థితుల్లో చనిపోతే మరణించిన వ్యక్తి శవం ఎప్పుడు వస్తుందో తెలియక కుటుంబ సభ్యులు ఇబ్బంది చెందుతున్నారు అని అక్కడా మరణిస్తే ప్రభుత్వం తరపున 10లక్షల రూపాయలు ఆర్థిక సహాయం చేయాలని,అమాయకపు ప్రజలను నమ్మించి మోసం చేసే ఏజెంట్లను కఠినంగా శిక్షించాలని కోరారు.అసెంబ్లీ లో ఎమ్మెల్యే రాకెష్ రెడ్డి మాట్లాడిన వీడియో గల్ఫ్ కార్మికుల తో పాటు వారి కుటుంబ సభ్యులు సామాజిక మాధ్యమాల్లో షేర్ చేయడం తో తెలంగాణ ప్రభుత్వ గల్ఫ్ లో మరణించిన వ్యక్తుల కుటుంబాలకు 5లక్షల రూపాయల ఆర్థిక సహాయం ఇస్తాం అని ప్రకటించింది.ఈ ఆర్థిక సహాయం అమలు కూడా వెంటనే అమలు చేయడం పై తెలంగాణ గల్ఫ్ అసోసియేషన్ నాయకులు, గల్ఫ్ కార్మికులు ఎమ్మెల్యే రాకేష్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు.

## క్రీడలలో గెలుపోటములు సహజం

- ఓటమి నేర్పిన పాఠాలు తప్పకుండా నేర్చుకోవాలి.
- ప్రతీ విద్యార్థి నిత్యం తనకు తాను మెరుగుపరుచుకోవాలి.
- ఓటమి ఓ గొప్ప గురువు అని విద్యార్థులు భావించాలి..
- కోట్‌పల్లి ఏఎంసి వైస్ చైర్మన్ ఎస్. నారాయణ రెడ్డి వెల్లడి.






**పెద్దేముల్ జనవరి 11(ప్రజాక్షేత్రం):**

క్రీడాల్లో గెలుపు ఓటములు సహజమని ఏఎంసి వైస్ చైర్మన్ ఎస్. నారాయణరెడ్డి వెల్లడించారు. శనివారం తాండూరు పట్టణంలోని గౌతమి మోడల్ స్కూల్ లో ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి కప్పు -2025 టోర్నమెంట్ చివరి రోజు.. నారాయణరెడ్డి విద్యార్థుల పాటు స్వయంగా వీక్షించి విద్యార్థులకు మద్దతుగా నిలిచారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడల్లో గెలుపు ఓటములు సహజమని, ఓటమి గెలుపుకు నాంది అని అన్నారు. భవిష్యత్తులో అనేక అవకాశాలుంటాయి, వాటిని సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థులకు సూచించారు. కాగా విద్యార్థులు చెడు అలవాట్లు బారిన పడకుండా, మంచి అలవాట్లను అలవర్చుకోవాలని ఈ మేరకు భవిష్యత్తులో ఇంకా బాగా కష్టపడి గ్రామానికి తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని విద్యార్థులను ప్రశంసించారు.ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే కప్ టోర్నీలో పాల్గొన్న మంబాపూర్ జడ్పీహెచ్ఎస్ పాఠశాల విద్యార్థులు.. వాలీబాల్ ఫైనల్ మ్యాచ్‌లో బషీరాబాద్‌తో తలపడగా,చివరి క్షణంలో ఓటమిపాలయ్యా రు. ఈ క్రమంలో ద్వితీయ బహుమతిని సాధించిన విద్యార్థులను నారా యణ రెడ్డి అభినందించారు.ఈ సందర్భంగా నారాయణరెడ్డి విద్యార్థులకు బహుమతుల ను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో తాండూర్ డిఎస్పి బాలకృష్ణారెడ్డి, కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు మహిపాల్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్ రెడ్డి, గ్రామ కమిటీ అధ్యక్షుడు మైపూస్, పిఆర్టియు మండల అధ్యక్షుడు నవీన్, పిఈటి కృష్ణ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల పక్షాన నిలబడేదే ప్రజాక్షేత్రం

- క్యాలెండర్ ఆవిష్కరించిన తాండూర్ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి.
- డిజిటల్ మీడియాలో వేగం ముఖ్యం.
- ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా వ్యవహరించాలి.. ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి వెల్లడి.



**పెద్దేముల్ జనవరి 11(ప్రజాక్షేత్రం):**

ప్రజల కోసం ప్రజల పక్షాన నిలబడే పత్రిక ప్రజాక్షేత్రమని తాండూర్ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి అన్నారు. శనివారం తాండూర్ గౌతమి మోడల్ స్కూల్ లో2025 సంవత్సర ప్రజాక్షేత్రం క్యాలెండర్ ను ఆయన చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. డిజిటల్ మీడియాలో వేగం అనేది ప్రధానమైందని ఆయన సూచించారు. నిత్యం ప్రజల కోసం ప్రజల సమస్యల కోసం నికార్సైన వార్తలను ప్రచురించాలని స్పష్టం చేశారు. పత్రికా అనేది ప్రభుత్వానికి ప్రజలకు అనుసంధాన కర్తగా వ్యవహరించాలని వెల్లడించారు. అతి తక్కువ కాలంలోనే ప్రజా ఆదరణ పొందుతున్న పత్రిక ప్రజాక్షేత్రమని కొనియాడారు. ఈ సందర్భంగా ప్రజాక్షేత్రం ప్రతినిధులు గోపాల్, రవీందర్ లను అభినందించారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి కార్యదర్శి దారాసింగ్, తాండూర్ మున్సిపల్ చైర్ పర్సన్ స్వప్న పరిమల్, తట్టేపల్లి సొసైటీ చైర్మన్ లక్ష్మారెడ్డి,కోట్ పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ అంజయ్య, వైస్ చైర్మన్ ఎస్ నారాయణరెడ్డి, జిల్లా మహిళా అధ్యక్షురాలు శోభారాణి, తట్టేపల్లి సొసైటీ డైరెక్టర్ ఉప్పరి మల్లేశం, తాండూర్ ఏ బ్లాక్ అధ్యక్షుడు నరసింహులు,కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు మహిపాల్‌రెడ్డి, మంబాపూర్ గ్రామ కమిటీ అధ్యక్షుడు మైఫూస్, ప్రభాకర్‌గౌడ్, సోమ్ శంకర్, తదితరులు పాల్గొన్నారు.




**87వ వార్డ్ పరిధిలో క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం ముఖ్య అతిథులుగా టిడిపి రాష్ట్ర కార్యదర్శి బోండా జగన్నాధం (జగన్)**



**గాజువాక, జనవరి 11(ప్రజాక్షేత్రం):**

గాజువాక నియోజకవర్గం 87వ వార్డ్ పరిధిలో సంక్రాంతి ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టీడీపీ రాష్ట్ర కార్యదర్శి,87వ వార్డ్ కార్పొరేటర్ బోండా జగన్నాధం (జగన్) ముఖ్య అతిథులుగా పాల్గొని టోర్నమెంట్ ను ప్రారంభించడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్రాంతి పండుగలో ఇంత మంచి టోర్నమెంట్ కమిటీ వారు నిర్వహించడం ఆనందకరంగా ఉందని తెలిపారు.ఈ కార్యక్రమంలో వార్డ్ అభివృద్ధి కమిటీ చైర్మన్ విజయరామరాజు,జనసేన నాయకురాలు ఇందిరా ప్రియదర్శిని,ప్రగడ వేణుబాబు, బొడ్డ గోవిందా,కోమటి శ్రీను, ప్రగడ శ్రీను.కొన్న నారాయణ,దానప్పలు, సన్యాసిరావు,గోవింద రాజు, రమణ, రవి, నారాయణ, ఆర్గనైజింగ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## గోదాదేవి రంగనాథ్ స్వామి కల్యాణోత్సవానికి ఎమ్మెల్యేకు ఆహ్వానం



**వలిగొండ,జనవరి 11 (ప్రజాక్షేత్రం):**

వలిగొండ పట్టణ కేంద్రంలో శ్రీ సీత రామచంద్ర స్వామి ఆలయంలో సోమవారం జరిగే శ్రీ గోదాదేవి రంగనాథ స్వామి వారి కళ్యాణ మహోత్సవానికి భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డిని రామాలయ చైర్మన్ కుంభంవిద్య సాగర్ రెడ్డి, శనివారం బోనగిరి శాసనసభ్యులు కుంబం అనిల్ కుమార్ రెడ్డిని హైదరాబాదులో ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వానించారు.

ఈ కార్య క్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా ఓబీసీ కోఆర్డినేటర్ మారగొని విష్ణు తదితరులు.పాల్గొన్నారు.

# జేబుల్లో గంజాయి పొట్లాలు..!

- గుట్టుగా విక్రయాలు, ముగ్గురిని పట్టుకున్న ఎక్సైజ్ పోలీసులు
- కేసు నమోదు, రిమాండుకు తరలింపు
- తాండూరు పట్టణంలో ఘటన



**తాండూరు జనవరి 11(ప్రజాక్షేత్రం)**

వికారాబాద్ జిల్లా తాండూరులో గంజాయి విక్రయాలు వెలుగులోకి వచ్చాయి. జేబుల్లో ఉంచుకుని గుట్టుగా గంజా విక్రయిస్తున్న ముగ్గురు నిందితులను తాండూరు ఎక్సైజ్ పోలీసులు అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసి రిమాండుకు తరలించారు. శనివారం తాండూరు ఎక్సైజ్ సీఐ బాలగంగాదర్ కేసు వివరాలను ఓ ప్రకటనలో తెలిపారు. ఎక్సైజ్ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు విశ్వసనీయ సమాచారంతో సీఐ బాలగంగాదర్, బృందం తాండూరు పట్టణం రైల్వే స్టేషన్ పరిసర ప్రాంతాల్లో దాడులు నిర్వహించారు. ఆయా ప్రాంతాల్లో గంజాయి విక్రయిస్తున్నట్లు పక్కా సమాచారం అందింది. రైల్వే స్టేషన్ పార్కింగ్ ప్రాంతంలో అనుమానాదస్పంగా కనిపించిన యుగేందర్, కార్తీక్, ఎండీ సమీర్‌లను అదుపులోకి తీసుకున్నారు.వారి వద్ద జేబుల్లో సుమారు 100 గ్రాముల గంజాయి ప్యాకెట్లను గుర్తించారు. వారిని ఎక్సైజ్ పోలీస్‌స్టేషన్‌కు తరలించి కేసులు నమోదు చేశారు. అనంతరం వారిని రిమాండుకు తరలించినట్లు సీఐ బాలగంగాదర్ తెలిపారు. మరోవైపు గంజాయి సేవిస్తున్న వారి తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. గంజాయి సేవించడం వల్ల కలిగే దుష్ప్రభావాలను వివరించారు. తమ పిల్లలను గంజాయి మత్తుకు బానిసలు కాకుండా దృష్టి సారించాలని సూచించారు. ఈ సోదాలలో ఎక్సైజ్ ఎస్ఐలు రవికుమార్, నిజాముద్దీన్, సిబ్బంది భీమయ్య, రవి కిషోర్, రమేష్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## భాజపా మాక్లూరు మండల అధ్యక్షురాలుగా మాదరి మమత

**మాక్లూర్,జనవరి 11(ప్రజాక్షేత్రం):**

మాక్లూర్ మండల భాజపా అధ్యక్షురాలుగా గంగోని మాధరి( రాజేశ్వర్) మమత ఎన్నికయ్యారు.రాష్ట్ర పార్టీ సంస్థగత నిర్మాణ భాగంగా నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్ శనివారం పార్టీ కార్యాలయంలో మాదరి మమతను మండల అధ్యక్షురాలిగా ప్రకటించారు. మండలంలోని మారుమూల గ్రామ ప్రాంతానికి చెందిన మాధరి మమత మండల అధ్యక్షురాలిగా ఎంపిక కావడం పట్ల సర్వత్ర హర్షం వ్యక్తం చేస్తున్నారు.పనిచేసే వాళ్లకు గుర్తింపు ఉంటుందని రుజువైందని పలువురు అభిప్రాయపడుతున్నారు.ఈ సందర్భంగా అధ్యక్షురాలు మమత మాట్లాడుతూ.... తన మీద నమ్మకంతో మండల పార్టీ అధ్యక్షురాలుగా నియమించిన ఎంపీ అరవింద్




,ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి ,ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా భాజపా జిల్లా అధ్యక్షులు దినేష్ కులచారి లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# కత్తిపూడిలో ఘోర రోడ్డు ప్రమాదం...

- ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు మృతి...
- అన్నవరం దత్తత కార్యక్రమానికి వెళ్ళుతుండగా ప్రమాదం...



**శంఖవరం జనవరి 11(ప్రజాక్షేత్రం):**

పుణ్యక్షేత్రాలను తరిస్తే పుణ్యం కలుగుతుందని, సత్యదేవుని కొలిస్తే మోక్షం దొరుకుతుందని, నిత్యం ఆ సత్య దేవుని నామ స్మరణతో వేలాది భక్తులు..వేకువ జామునే లేచి కుటుంబమంతా ఆ సత్య దేవుని దర్శనం కొరకు బయలు దేరి అక్కడ దత్తత కార్యక్రమం ఘనంగా నిర్వహించాలను కున్నారు. సత్యదేవుని పుణ్యక్షేత్రానికి కూసంత దూరంలో మృతువు కాటేసింది. నిండు ప్రాణాలు గాలిలో కలిశాయి... వివరాల్లోకి వెళితే.... పశ్చిమ గోదావరి జిల్లా భీమవరానికి చెందిన కరిమిశెట్టి సత్య నాగ మధు, కరిమిశెట్టి శివన్నారాయణ భార్య దివ్య తేజస్వని, చవా కుల శ్యాం ప్రసాద్ భార్య అనంతలక్ష్మి, ప్రసాద్ తల్లి అమ్మాజీ కుటుంబ సమేతంగా అన్నవరం సత్యదేవుని దర్శనం కొరకు నిమ్మగడ్డ ధనుష్‌కి చెందిన ఎ.పి. 40 డి.పి. 4779 నెంబర్ గల ఎర్టిగా కారు మీద భీమవరం నుండి అన్నవరం వస్తుండగా మార్గ మద్యలో కత్తిపూడిబ్రిడ్జ్ పై నిలిచి ఉన్న లారి నెంబర్ టి. ఎస్. 08 యు.బి. 3366 నెంబర్ గల లారీని వెనుక నుండి ఢీకొట్టగా కారులో ప్రయాణిస్తున్న కరిమిశెట్టి శివన్నారాయణ (38) భార్య దివ్య తేజస్విని(30) చవాకుల శ్యాం ప్రసాద్(50) ముగ్గురికి బలమైన గాయాలు తగిలి అక్కడికక్కడే మృతి చెందారు. మిగతా వారు బలమైన గాయాల పాలయ్యారు. వీరంతా ఒకే కుటుంబానికి చెందిన వారు. గాయపడ్డ క్షతగాత్రులను తుని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి అక్కడ నుండి మెరుగైన వైద్యం నిమితం కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడం జరిగిందని, ప్రమాద సంఘటన పై కేసు నమోదు చేయడం జరిగిందని ప్రత్తిపాడు సర్కిల్ ఇన్స్పెక్టర్ బి.సూర్య అప్పారావు కేసు దర్యాప్తు చేస్తున్నారని అన్నవరం సబ్ ఇన్స్పెక్టర్ జి శ్రీ హరిబాబు ఈ సందర్భంగా తెలియజేశారు.

## తాండూరులో చైనా మాంజా విక్రయాలు

- రూ. 6,400ల మాంజా స్వాధీనం
- విక్రయిస్తున్న వ్యాపారిపై కేసు



**తాండూరు, జనవరి 11(ప్రజాక్షేత్రం)**

నిషేధిత చైనా మాంజాపై టాస్క్ ఫోర్స్ పోలీసులు దాడులు చేపట్టారు. ఈ దాడుల్లో మాంజా విక్రయిస్తున్న వ్యక్తిని అదుపులోకి తీసుకుని పోలీసులకు అప్పగించారు. ఈ సంఘటన శనివారం తాండూరు పట్టణంలో జరిగింది. ఇందుకు సంబంధించిన వివరాలిలా ఉన్నాయి. తాండూరు పట్టంలో నిషేధిత చైనా మాంజా విక్రయాలపై టాస్ఫోర్స్ పోలీసుల దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో సచిన్ అనే వ్యక్తి షాపులో చైనా మాంజాను గుర్తించారు. దీని విలువ రూ. 6వేల 400లు ఉంటుందని అంచనా వేశారు. విక్రయాలకు పాల్పడుతున్న వ్యక్తిని అదపులోకి తీసుకున్నారు. ఈ మేరకు విక్రయాలపై పాల్పడిన వ్యక్తిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు.

## కలెక్టర్ వల్లూరు క్రాంతి ఆద్వర్యంలో ఘనంగా ఒడ్డె ఓబన్న జయంతి వేడుకలు



**సంగారెడ్డి,కొండాపూర్ జనవరి 11 (ప్రజాక్షేత్రం):**

జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బ్రిటిష్ వారి నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాడిన మహనీయ స్వాతంత్ర్య సమరయోధుడు ఒడ్డె ఓబన్న జయంతి వేడుకలు శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరం లోఘనంగానిర్వహించారు.ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు ముఖ్య అతిథి గా హాజరై ఒడ్డె ఓబన్న చిత్ర పటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించి,ఆయన సేవలను స్మరించుకున్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ క్రాంతి వల్లూరు మాట్లాడుతూ అందరికీ స్వేచ్ఛ, సమానత్వం, గౌరవం కల్పించాలనే ఆశయంతో పోరాడిన స్వాతంత్ర్య సమరయోధుడు ఒడ్డె ఓబన్న అని అన్నారు. స్వాతంత్ర్య సంగ్రామంలో ఒడ్డె ఓబన్న పాత్ర అత్యంత ప్రభావవంతమైందని గుర్తుచేశారు. నిరంకుశ బ్రిటిష్ పాలనను ఎదిరించి తన ప్రజల హక్కుల కోసం ఆత్మవిశ్వాసంతో పోరాడిన ఓబన్న వంటి నాయకుల జీవితం ప్రతి ఒక్కరికీ ఒక గొప్ప ప్రేరణ అని ఆమె అన్నారు. తన సామాజిక వర్గాన్ని గుర్తించి, వారికి గౌరవం తీసుకురావడానికి ఆయన కృషి చేశారని పేర్కొన్నారు. ఆయన జీవితం నుంచి అందరూ స్ఫూర్తి పొందాల్సిన అవసరం ఉందన్నారు . బలహీనవర్గాల హక్కుల కోసం ఆయన చేసిన కృషి గురించి యువతకు అవగాహన కల్పించాలని అన్నారు. విద్యార్థులకు ఒడ్డె ఓబన్న వంటి త్యాగధనుల త్యాగాలను తెలుసు కొని, దేశసేవకు అంకితమవ్వాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ చంద్రశేఖర్,సహాయ బి సి సంక్షేమాధికారి కె . భాగ్యలక్ష్మి , జిల్లా వడ్డెర సంఘం అధ్యక్షులు వరికుప్పల లింగయ్య ,సంఘం నాయకులు పల్లపుఅంజయ్య ,వి ఏం ఎల్ చక్రవర్తి ,శ్రీనివాస్ , జైరాం ,ఆంజనేయులు,వివిధ సంఘాలనాయకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గాలిపటాలు అమ్మకాలు జరిపే దుకాణదారులు చైనా మాంజా అమ్మకూడదు

- చైనా మాంజా దారం అమ్ముతే చట్టపరమైన చర్యలు తీసుకుంటాం
- కొండాపూర్ సి.ఐ.డి. వెంకటేష్



**కొండాపూర్,జనవరి 11 (ప్రజాక్షేత్రం):**

చైనా మంజ అమ్మకాలు జరిపిన దుకాణదారులపై చట్ట రిత్యా చర్యలు తప్పవని సీఐ డి. వెంకటేష్ అన్నారు.శనివారం ఓ ప్రకటనలో మాట్లాడుతూ సంక్రాంతి పండుగ సందర్భంగా గాలిపటాలు అమ్మకాలు జరిపే దుకాణదారులు చైనా మాంజా అమ్మకూడదని,ఇది జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్ ఆదేశానుసారం చైనా మాంజా అమ్ముతే చట్టా రిత్య చర్యలు తీసుకొని కేసు నమోదు చేయడం జరుగుతుందన్నారు. కాబట్టి మాంజలు,గాలిపటాలు అమ్మే దుకాణదారులు ఇప్పటికైనా చైనా మాంజాను అమ్మకూడదని ఈ సందర్భంగా ఆయన కోరారు. అదేవిధంగా గాలిపటాలు ఎగిరేసే యువకులు గాని విద్యార్థులు గాని చూసి ఎగిరివేయాలని బిల్డింగ్ల పైన ఎగిరి వేసేటప్పుడు రైలింగ్ లు ఉన్న బిల్డింగ్ పైన మాత్రమే చూసి గాలిపటాలు ఎగిరివేయాలని,విద్యార్థులు కానీ,యువకులు గాని గాలిపటాలు ఎగిరేసే ముందు తగిన సూచనలు జాగ్రత్తలు పాటించాలని ఆయన కోరారు. అదేవిధంగా విద్యుత్ స్తంభాలకు వైర్లకు పడ్డ గాలిపటాలను పట్టి గుంజకూడదని దీని ద్వారా వైర్లు వైర్లు అనుకొని షార్ట్ సర్క్యూట్ జరుగుతాయని దీనిద్వారా ప్రాణాపాయ ఇబ్బందులు కూడా తలెత్తుతాయని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. అదేవిధంగా కొండాపూర్ మండల ప్రజలందరూ శాంతియుత వాతావరణంలో సంక్రాంతి పండుగను జరుపుకోవాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.

## ముగ్గులు భారత స్త్రీల హస్తకళలకు ప్రతిబింబాలు

- జిల్లా ఎస్పీ రావుల గిరిధర్




**వనపర్తి జనవరి 11(ప్రజాక్షేత్రం):**

ముగ్గులు భారతీయ మహిళల హస్తకళా నైపుణ్యానికి ప్రతిబింబాలని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ అన్నారు. సంక్రాంతి సంబరాలలో భాగంగా జిల్లా పోలీసుశాఖ ఆధ్వర్యంలో జనమైత్రి క్రీడలలో భాగంగా మహిళలకు ముత్యాల ముగ్గుల పోటీలను జిల్లా పోలీసు కార్యాలయ క్రీడా ప్రాంగణంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా ఎస్పీ మాట్లాడుతూ భారతీయుల సంస్కృతి సాంప్రదాయంలో ముగ్గులది ప్రధానమైన పాత్ర అని ఆయన వివరించారు. ఎలాంటి సాధనాలు ఉపయోగించకుండా మన మహిళలు మునివేళ్లతో వేసే ముగ్గులను ప్రపంచంలోని స్త్రీలంతా ఆశ్చర్యంగా చూస్తారని వివరించారు. అనాదిగా వస్తున్న ఈ కళలను ప్రోత్సహిస్తూ కాపాడుకోవాలని కోరారు. అలాగే ఎస్పి సతీమణి అపర్ణ కుటుంబ సభ్యులతో పాటు పోలీస్ శాఖలో పనిచేస్తున్న ఉద్యోగులు ఇతర ప్రాంతాలవారు ఉత్సాహంగా పాల్గొన్నారు. అనంతరం విజేతలకు ఎస్పీ బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో డిసిఆర్బి డిఎస్పి ఉమామహేశ్వర్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు, శ్రీనివాస్, అప్పలనాయుడు, మహిళ ఎస్సైలు, మహిళ కానిస్టేబుల్లు, తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ షాక్ గురైన వ్యక్తులను పరామర్శించి

## ఆర్థిక సాయం అందచేసిన ముదునూరి



**ప్రత్తిపాడు, జనవరి 11(ప్రజాక్షేత్రం):**

కాకినాడ జిల్లా, ప్రత్తిపాడు నియోజకవర్గం, ప్రత్తిపాడు మండలంలోని ధర్మవరం గ్రామానికి చెందిన పులి వెంకటేష్, తోపాటి శ్రీనివాస్ ఇటీవల విద్యుత్ షాక్‌కి గురై కాకినాడ ప్రభుత్వ హాస్పిటల్లో చికిత్స పొందుతున్నారు. ఈ నేపథ్యంలో ఎం.ఎం.ఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, ప్రత్తిపాడు నియోజకవర్గ వైయస్సార్సీపి నాయకులు ముదునూరి కృష్ణంరాజు వారిని పరామర్శించి ఒక్కొక్కరికి 5000 రూపాయలు నగదును ఆర్థిక సాయంగా అందించారు. ఈ సందర్భంగా ముదునూరి మాట్లాడుతూ వైసిపి కార్యకర్తలు కష్టంలో ఉంటే ఎటువంటి సాయం చేయటానికి అయినా సరే, ఎంఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ ముందుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బొల్లు నాగేశ్వరరావు, జువ్వల దొరబాబు, కోలా తాతబాబు, యాళ్ల ఏసు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లో చేరిన బీజేపీ నాయకులు

- కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించిన కే ఎల్ ఆర్



**మహేశ్వరం,జనవరి 11: (ప్రజాక్షేత్రం):**

మహేశ్వరం నియోజకవర్గం శరవేగంగా అభివృద్ధి చెందుతుందని కాంగ్రెస్ ఇంచార్జి మాజీ ఎమ్మెల్యే కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు.ఇవాళ మహేశ్వరం మండలం సిరిగిరిపురం గ్రామం నుంచి బీజేపీ నాయకులు పెద్దసంఖ్యలో కాంగ్రెస్ లో చేరారు.వీరందరికీ మూడురంగుల కండువాలు కప్పి పార్టీలోకి కేఎల్ఆర్ ఆహ్వానించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్‌లో చేరిన సీనియర్ నాయకులకు సముచిత స్థానం కల్పిస్తామన్నారు.నాల్గో పట్టణంగా అభివృద్ధి చెందుతున్న మహేశ్వరం నియోజకవర్గంలో అన్ని పార్టీలు కలిసి రావాలని పిలుపునిచ్చారు. పేద విద్యార్థులు ఉన్నత చదువులు చదువుకునేలా ప్రపంచ స్థాయి అగ్రశేణి విద్యాసంస్థలను తెస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు నరసింహాగౌడ్ జి.శ్రీను, కొమరయ్య సహా కొత్తగా పార్టీలో చేరిన చిట్టె మల్లేష్, వెంకటేష్,బాలరాజు,శ్రీను, రాఘవేందర్, గణేష్, మహేందర్,శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

## కారు,బైక్ ఢీ..వ్యక్తి మృతి

**వలిగొండ, జనవరి 11 (ప్రజాక్షేత్రం):**



యాదాద్రి భువనగిరి జిల్లా, వలిగొండ మండల పరిధిలోని అక్కంపల్లి స్టేజి వద్ద ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం వలిగొండ పరిధిలోని అక్కంపల్లి గ్రామానికి చెందిన ఒక వ్యక్తి టీవీఎస్ ఎక్సెల్ బైక్ పై బోనగిరి చిట్యాల రహదారిపై అకంపల్లి స్టేజి వద్దకు చేరుకోగానే బోనగిరి నుండి చిట్యాల వైపు వెళ్తున్న కారు అతివేగంగా అజాగ్రత్తగా వచ్చి టీవీఎస్ ఎక్సెల్ బైక్ ను వెనుకవైపు నుండి ఢీకొట్టడంతో ఒక వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు.మృతిని కుమారుడు నారి శ్రీనివాస్ ఇచ్చిన ఫిర్యాదుతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నట్లు వలిగొండ ఎస్సై యుగంధర్ తెలిపారు.

# ప్రశ్నిస్తే జైలుకెళ్లాలా..?

- ప్రజాస్వామ్యంలో సీఎం రేవంత్ చర్యలు సబబు కాదు
- మాజీ మంత్రి దయాకర్‌రావు

**జనగామ,ప్రజాక్షేత్రం:**



సీఎం రేవంత్‌రెడ్డిని, కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎవరూ ప్రశ్నిస్తే వారిపై అక్రమ కేసులు బనాయిస్తున్నారని ఇది ప్రజాస్వామ్యంతో మంచి పద్ధతి కాదని మాజీ మంత్రి మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇటీవల అక్రమ అరెస్టు చేసిన ఆర్జీ టీవీ యూట్యూబ్ జర్నలిస్ట్ రాజ్ కుమార్‌ను శనివారం జనగామ జిల్లా కేంద్రంలోని సబ్ జైల్లో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, స్థానిక ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి కలిసి పరామర్శించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి దయాకర్ రావు విలేకరులతో మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి తన సొంత నియోజకవర్గం అయిన కొడంగల్‌లోని లగచర్లలో అమాయక గిరిజన రైతులను అక్రమంగా అరెస్టు చేసి జైలుకు తరలించడం జరిగిందన్నారు. రేవంత్ రెడ్డిది మొదటి నుంచి కక్షసాధింపు ధోరణి అని విమర్శించారు. తన 40 ఏళ్ల రాజకీయ జీవితంలో ఇంతటి దుర్మార్గమైన పాలన చూడలేదని తెలిపారు. పాలకుర్తి నియోజకవర్గంలోని కొండాపురంకు చెందిన కాంగ్రెస్ గిరిజన నాయకుడు శ్రీనివాసు తన భార్య కాపురానికి రావడం లేదంటూ పీఎస్ ఎదుట ఒంటిపై పెట్రోల్ పోసుకొని ఆత్మహత్య చేసుకోవడం జరిగిందన్నారు. ఈ విషయంలో శ్రీనివాస్‌ను కాంగ్రెస్ పార్టీకి చెందిన కొందరు నాయకులు పీఎస్‌లో అక్రమంగా కొట్టించడంతో తాను ఒంటిపై పెట్రోల్ పోసుకున్నట్లు డెత్ స్టేట్మెంట్ ఇచ్చినా కూడా ఇంతవరకు దానిపై ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోలేదని పేర్కొన్నారు. తొర్రూరుకు చెందిన ఓ గిరిజన యువకుడు అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా ప్రచారం చేసి ఇటీవల ప్రభుత్వ నుంచి ప్రజలకు సంక్షేమ పథకాలు అమలు కావడం లేదని సోషల్ మీడియాలో ప్రశ్నించినందుకు ఆ యువకుడిని రెండు రోజులపాటు పీఎస్ లో పెట్టి కొట్టించడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా నిరుపేద కుటుంబానికి చెందిన ఆర్జీ టీవీ యూట్యూబ్ జర్నలిస్టు రాజ్ కుమార్ కూడా కాంగ్రెస్ పార్టీకి ఎన్నికల సమయంలో అనుకూలంగా పనిచేసిన వ్యక్తి. ప్రస్తుతం అతను ప్రజల అభిప్రాయాలకు అనుగుణంగా తన ఛానల్లో ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నందున సీఎం రేవంత్ రెడ్డి కక్ష సాధింపు ధోరణిలో ఆ జర్నలిస్టుపై అక్రమ కేసులు పెట్టి ఇబ్బందులకు గురి చేయడం జరుగుతుందన్నారు. రాజ్ కుమార్ పై రాష్ట్ర ప్రభుత్వం పెట్టిన అక్రమ కేసును విత్ డ్రా చేసుకొని వెంటనే అతడిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

# వాతావరణంలో మార్పులు

- మరోమారు తుఫాన్ పరిస్థితులు

**విశాఖపట్టణం,ప్రజాక్షేత్రం:**




సంక్రాంతి ముందు వాతావరణం మబ్బుగా ఉంటుంది. చలికూడా తీవ్రంగానే ఉంటుంది. అయితే రాబోయే కొద్ది రోజుల్లో.. అంటే సంక్రాంతి పండుగ తర్వాత తుఫాన్ ఏర్పడే అవకాశం ఉందని కేరళ వాతావరణ శాఖ స్పష్టం చేసింది. కేరళ వాతావరణ శాఖ రిలీజ్ వెదర్ రిపోర్టులో ఈ మేరకు వివరించింది. ఈ నెలాఖరులో బంగాళాఖాతంలో, హిందూ మహా సముద్రంలో తుఫాన్ ఏర్పడే సూచనలు ఉన్నాయని.. అందుకే వాతావరణంలో విపరీతమైన మార్పులు అని వెల్లడించింది. ప్రస్తుతం కేరళ రాష్ట్రంలో కొన్ని రోజులుగా వేడి వాతావరణం ఉందని.. సంక్రాంతి పండక్కి చలిగాలులు వీస్తాయని వెల్లడించింది. బంగాళాఖాతం, హిందూమహా సముద్రం నుంచి భూ వాతావరణంలోకి గాలులు పెరిగాయని.. ఈ ప్రభావంతోనే చలి తీవ్రత విపరీతంగా పెరుగుతుందని కేరళ వెదర్ రిపోర్ట్ వెల్లడించింది.కేరళ వాతావరణ శాఖ నివేదికల ప్రకారం.. బంగాళాఖాతం, హిందూ మహాసముద్రంలో రానున్న వారం రోజుల్లో అల్పపీడనం ఏర్పడ నుందని.. ఇది బలపడి వాయుగుండంగా మారనుందని తెలిపింది. ఈ అల్ప పీడన ప్రభావంతో జనవరి 12, 13 తేదీలలో కేరళలో ఉరుములతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షం కురిసే అవకాశం ఉందని అంచనా వేసింది. బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడనుండటంతో మత్స్యకారులు అప్రమత్తంగా ఉండా లని, వేటకు వెళ్లొద్దని సూచించింది. కేరళ,- కర్ణాటక, లక్షద్వీప్ తీరాల్లో చేపల వేటకు ఎలాంటి అంతరాయం ఉండదని కేంద్ర వాతావరణ శాఖ తెలిపింది. నైరుతి బంగాళాఖాతం దానిని ఆనుకుని ఉన్న ఆగ్నేయ బంగాళాఖాతంలోని కొన్ని ప్రాంతాలలో గంటకు 35 నుండి 45 కి.మీ వేగంతో కూడిన బలమైన గాలులు వీస్తాయని.. దీని ప్రభావంతో కేరళ, తమిళనాడులో అక్కడకక్కడ వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించింది వెదర్ డిపాటంమెంట్. అలాగే, 11, 12వ తేదీన దక్షిణ తమిళనాడు తీరం, గల్ఫ్ ఆఫ్ మన్నార్‌లోని కన్యాకుమారి ప్రాంతంలో గంటకు 35 నుండి 45 కిమీ వేగంతో బలమైన గాలులు వీస్తాయని తెలిపింది. బంగాళాఖాతంలో ఏర్పడనున్న అల్ప పీడనం సంక్రాంతి పండుగ లోపు బలపడి వాయుగుండంగా మారే ఛాన్స్ ఉందని.. సంక్రాంతి పండుగ తర్వాత ఈ వాయుగుండం తీవ్రమై తుఫాన్ గా మారే అవకాశం ఉందని కేరళ వాతావరణ శాణ అంచనా వేసింది.

# నిజామాబాద్ ప్రభుత్వాసుపత్రిలో బర్త్‌డే పార్టీ

- రోగుల ఇక్కట్లు పట్టించుకోని సిబ్బంది
- వైద్య సిబ్బంది తీరుతో మండిపడ్డ రోగులు, బంధువులు

**నిజామాబాద్,ప్రజాక్షేత్రం:**




ఆస్పత్రిలో రోగుల బాగోగులు చూడాల్సిన వైద్య సిబ్బంది బర్త్‌డే పార్టీల పేరుతో విధులు మరిచారు. దీంతో రోగులు నిలదీయడంతో ఆగ్రహం వ్యక్తం చేశారు. నిజామాబాద్ ఆస్పత్రిలో ఈ ఘటన చోటుచేసుకుంది. విధులు మరచి వినోదాల్లో మునిగి తేలిన ప్రభుత్వాసుపత్రి సిబ్బంది తీరుపై రోగులు, బంధువులు దుమ్మెత్తి పోస్తున్నారు. రోగులను గాలికొదిలేసి జన్మదిన వేడుకలు చేసుకోవడంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వాసుపత్రినే ఏకంగా ఫంక్షన్ హాల్‌గా మార్చేసిన అధికారి తీరును నిరసిస్తూ ఆస్పత్రి ఎదుటే పెద్దఎత్తున ఆందోళనకు దిగారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వాసుపత్రి సూపరింటెండెంట్ ప్రతిమారాజ్‌పై రోగులు మండిపడ్డారు. ప్రతిమారాజ్ తన ఛాంబర్‌ను ప్రైవేట్ ఫంక్షన్ హాలుగా మార్చేసి బర్త్ డే వేడుకలు నిర్వహించారని రోగులు ఆరోపిస్తున్నారు.స్పత్రి సిబ్బంది మొత్తం ఒకే చోట చేరి వేడుకలు చేసుకుని సంబరాల్లో మునిగితేలారు. అయితే అదే సమయంలో ఆస్పత్రి సిబ్బంది తీరుతో రోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. లక్ష్మి అనే మహిళలకు ఫిట్స్ రావడంతో కుటుంబసభ్యులు ఆమెను హుటాహుటిన ఆస్పత్రికి తరలించారు. అయితే ఆస్పత్రి వర్గాలు జన్మదిన వేడుకలు చేసుకుంటూ బాధితురాలిని నిర్లక్ష్యంగా వదిలేశారు. అనారోగ్యానికి గురైన భార్యను ఓ భర్త ఏడో అంతస్తు వరకూ తన భుజాలపైనే మోసుకెళ్లాల్సిన దుస్థితి ఏర్పడింది. మరోవైపు స్కానింగ్ సెంటర్లు సైతం సిబ్బంది తెరవలేదు. అలాగే ఆస్పత్రిలో బెడ్లపై ఉన్న రోగులను సైతం పట్టించుకోకుండా నిర్లక్ష్యం వహించారంటూ పెద్దఎత్తున ఆరోపణలు వస్తున్నాయి. తీవ్ర అనారోగ్యంతో ఆస్పత్రికి వస్తే తమను పట్టించుకోకుండా పార్టీలు చేసుకోవడం ఏంటని రోగుల బంధువులు ఆగ్రహం వ్యక్తం చేశారు. సూపరింటెండెంట్ ప్రతిమారాజ్, సిబ్బంది తీరును ఖండిస్తూ ఆస్పత్రి ఎదుటే ఆందోళనకు దిగారు. ప్రతిమారాజ్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. డ్యూటీలు ఎగ్గొట్టి బర్త్ డే పార్టీలు చేసుకోవడం ఏంటని, ప్రాణాలు పోయినా మీకు పర్వాలేదా? అంటూ పెద్దఎత్తున నిరసనకు దిగారు.

# ఏపీలో అధికారికంగా వడ్డే ఓబన్న జయంతి

- ట్వీటర్ ద్వారా వెల్లడించిన ఏపీ సీఎం చంద్రబాబునాయుడు

**అమరావతి,ప్రజాక్షేత్రం:**



బీసీల ముద్దుబిడ్డ, స్వాతంత్ర్య సమరయోధుడు వడ్డే ఓబన్న జయంతిని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అధి కారికంగా నిర్వహించనుంది. ఈ మేరకు ముఖ్యమంత్రి చంద్రబాబు ట్వీటర్ వేదికగా వెల్లడించారు. 1857లో జరిగిన సిపాయిల తిరుగుబాటునే ప్రథమ స్వాతంత్ర్య యుద్ధం అంటారని, కానీ అంత కుముందే 1846లో తెలుగునాట ఉయ్యాలవాడ నరసింహ రెడ్డితో కలిసి బ్రిటిష్ వారి దౌర్జన్యాలకు వ్యతిరేకంగా వడ్డే ఓబన్న తెలుగువారి ఆత్మగౌరవం నిలపడం కోసం వీరోచితంగా పోరాడారని సీఎం పేర్కొన్నారు. ఆనాటి రేనాటి వీరుడు వడ్డే ఓబన్న చరిత్రను నేటి తరాలకు తెలియజేయాలనే ఉద్దేశంతో ఓబన్న జయంతిని అధికారికంగా నిర్వహించేందుకు నిర్ణయించామని ఆయన తెలిపారు. వడ్డే ఓబన్న జయంతి సందర్భంగా ఆ మహనీయుడికి మంత్రి లోకేష్ నివాళి అర్పించారు.

వడ్డే ఓబన్నకు ఆదర్శంగా మెరుగైన సమాజం నిర్మాణం కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు.




ప్రజాక్షేత్రం

ఆదివారం 12 జనవరి 2025

# ఆ నొప్పులు సరదాగా ఉంటాయ్ : సమంత



టాలీవుడ్ హీరోయిన్ సమంత.. సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉంటుందనే విషయం అందరికీ తెలిసిందే. తనకు సంతోషం కలిగినా, బాధ కలిగినా.. ప్రతీ విష యాన్ని ఆమె తన అభిమానులతో సోషల్ మీడియాలో పంచుకుంటుంది. అలానే తాజాగా సమంత సోషల్ మీడి యాలో పోస్టు చేసింది. ఇటీవల తాను చికెన్ గున్యా వ్యాధి బారి న పడినట్లు సమంత తెలి పింది. అయితే ప్రస్తుతం ఆ వ్యాధి నుం చి కోలుకుంటున్నట్టు ఆమె వెల్లడించింది. ఈ విషయాన్ని వెల్లడిస్తూ జిమ్‌లో వర్కౌట్స్ చేస్తున్న ఓ వీడియోను సమంత్ షేర్ చేసింది. చికెన్ గున్యా వల్ల వచ్చిన కీళ్లనొప్పులు నుంచి కోలు కోవడం అనేది చాలా ఫన్‌గా ఉంటుందంటూ ఆ బ్యూటీ రాసుకొచ్చారు. సమంత త్వరగా కోలు కోవా లంటూ ఆమె అభి మానులు కోరుకుంటున్నారు. గతంలో సమంత మయోసైటిస్ అనే వ్యాధి బారిన పడిన సంగతి తెలిసిందే. ఖుషి మూవీ టైమ్‌లో తాను ఈ వ్యాధి బారిన పడినట్లు ఆమె తెలిపింది. అప్పట్నుంచి తన ఆరోగ్యం క్షీణిం చిందని చెప్పింది. మయోసైటిస్ చికిత్స కోసంమెడిసిన్స్, ఆయుర్వేదం, భూటాన్ లో ప్రకృతి వైద్యం ఇలా రకరకాల పద్ధతుల్ని సమంత ప్రయత్నించింది.

## దూసుకపోతున్న

# గేమ్‌ఛేంజర్

### మొదటిరోజే రూ.186 కోట్లకు పైగా వసూళ్లు




రామ్ చరణ్ కథానాయకుడిగా నటించిన తాజా చిత్రం గేమ్ ఛేంజర్. శంకర్ దర్శకత్వంలో వచ్చిన ఈ చిత్రం సంక్రాంతి కానుకగా శుక్రవారం ప్రేక్షకుల ముందుకు వచ్చింది. శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌పై దిల్ రాజు ఈ సినిమాను నిర్మించాడు. పొలిటికల్ బ్యాక్‌డ్రాప్‌లో వచ్చిన ఈ చిత్రంలో రామ్ చరణ్ డ్యూయల్ రోల్‌లో నటించి అలరించాడు. అయితే ఈ సినిమా తొలిరోజే రికార్డు కలెక్షన్లు అందుకుంది. మొదటిరోజు ఈ చిత్రం వరల్డ్ వైడ్‌గా రూ.186 కోట్లకు పైగా వసూళ్లు రాబట్టినట్లు చిత్రబృందం అధికారికంగా ప్రకటించింది. దీంతో ఈ ఫీట్ సాధించిన టాప్ టెన్ ఇండియన్ సినిమాలలో గేమ్ ఛేంజర్ కూడా నిలిచింది. ఇక మొదటి రోజు అత్యధిక కలెక్షన్లు సాధించిన చిత్రాలు చూసుకుంటే.. అల్లు అర్జున్ నటించిన పుష్ప 2 ది రూల్ చిత్రం మొదటి స్థానంలో ఉంది. ఈ చిత్రం ఫస్ట్ రోజు రూ.294 కోట్ల వసూళ్లను రాబట్టింది. పుష్ప తర్వాత రాజమౌళి ఆర్ఆర్ఆర్ (రూ.223 కోట్లు), బాహుబలి 2(రూ.214 కోట్లు) చిత్రాలు ఉన్నాయి.

## సౌత్ వాళ్లు ఆ పనైనా మానిస్తేరు కానీ.. సినిమాలు చూడటం మానరు : రాశిఖన్నా




'ది సబర్మతి రిపోర్ట్' సినిమాతో ఇటీవల సూపర్ హిట్ అందుకుంది నటి రాశి ఖన్నా. ఒకప్పుడు టాలీవుడ్‌లో వరుస సినిమాలు చేసిన ఈ భామ ప్రస్తుతం బాలీవుడ్‌కి షిఫ్ట్ అయిన విషయం తెలిసిందే. షాహిద్ కపూర్ నటించిన ఫర్జీతో పాటు విక్రాంత్ మస్సే 'ది సబర్మతి రిపోర్ట్' చిత్రాలతో మంచి హిట్లు అందుకుంది. ప్రస్తుతం తెలుగులో సిద్దు జొన్నలగడ్డ నటిస్తున్న తెలుసుకదా సినిమాతో పాటు తమిళంలో అగాథియా అనే పీరియాడిక్ యాక్షన్ థ్రిల్లర్‌లో నటిస్తుంది ఈ భామ. అయితే ఇటీవల ఒక ఇంటర్వ్యూలో పాల్గొన్న ఈ అమ్మడు సౌత్ సినిమా అభిమానులపై ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. రాశి మాట్లాడుతూ.. దక్షిణాదిలో సినిమా అభిమానులు ఎక్కువ అక్కడ హీరోలని దేవుడి లాగా కోలుస్తారు. సిని మా విడుదల అప్పుడు పండు గల భావిస్తారు. అందుకే సౌత్‌లో ప్రేక్షకులు తిండి అయిన మానేస్తారు ఏమో కానీ సినిమాలు చూడడం మాత్రం ఆపారు.

అదే నార్త్‌లో ప్రజలు సినిమాలు పక్కన పెట్టి మిగతా వాటికి ఎక్కువ ఇంపార్టెన్స్ ఇస్తారు. ఆ తర్వాత సినిమాలు చూస్తారు అంటూ రాశి ఖన్నా చెప్పుకోచ్చింది.

## మోకాళ్ల మీద తిరుమల

# మెట్లు ఎక్కిన నందిరాయ్



బిగ్‌బాస్ ఫేం నందినిరాయ్ మోకాళ్ళ మీద తిరుమల మెట్లు ఎక్కి దైవ దర్శనం చేసుకుంది. నందిని రాయ్ గురించి ప్రత్యేక పరిచయం అవసరం లేదు. సినిమాలతో సంబంధం లేకుండా ఎప్పుడూ సోషల్ మీడియాలో కొత్తకొత్త లుక్స్‌లో కనిపిస్తూ అందరి మతులు పోగొడు తుంది. అయితే ఈ భామకి దైవ చింతన ఎక్కువేనని ప్రకటించిన విషయం తెలి సిందే. తనకు సమయం దొరికినప్పుడల్లా తిరుమలకి వెళుతుంది ఈ భామ. అయితే తాజాగా నందిని రాయ్ తిరుపతి వేంకటేశ్వర స్వామిని దర్శిం చుకుంది. తొలి ఏకాదశి సందర్భంగా.. మెట్ల మార్గంలో మోకా ళ్లపై ఏడుకొండలపైకి చేరుకొని.. తిరుమలేశుడిని దర్శించు కుంది. అద్భుతమైన అనుభవం.. దేవుడికి కృతజ్ఞత లు చెప్పలేకుండా ఉండలేకపోతున్నా.. మోకా ళ్లపై కొండపైకి వెళ్లి గోవిందుడి ఆశీస్సు లు పొందానంటూ వీడియో ను షేర్ చేసింది. కాగా ఈ వీడియో ఇపుడు నెట్టింట్లో వైరల్ అవుతోంది. ఈ భామ తెలుగులో మాయ, మోసగాళ్లకు మోస గాడు, సిల్లీ ఫెలోస్, శివరంజనీ చిత్రాల్లో నటించింది. వన్ ఆఫ్ ది లీడ్ రోల్‌లో గాలివాన వెబ్ సిరీస్ కూడా చేసింది . స్పెషల్ సాంగ్‌లో కూడా మెరిసింది నందినీ రాయ్. ఈ హైదరాబాదీ భామ తెలుగుతో పాటు కన్నడ, హిందీ, మల యాళ భాషల్లో కూడా నటించింది.



సంక్రాంతి పండుగ సీజన్‌లో పర్ఫెక్ట్ గా ఫ్యామిలీ ప్రేక్షకులను అలరించేందుకు తెరకెక్కిన సినిమా సంక్రాంతికి వస్తున్నాం. ఇప్పటికే గేమ్ ఛేంజర్ హడావుడి మొదలయ్యింది. కానీ సినిమాకు అనుకున్నంత టాక్ రాలేదు. ఇక డాకు మరికొన్ని గంటల్లో రిలీజ్ కాబోతోంది. ఈ సినిమా తరువాత జనవరి 14న సంక్రాంతికి వస్తున్నాం.. గ్రాండ్ గా రిలీజ్ కానుంది. అయితే ఈ సినిమాపై క్రేజ్ ఊహించిన దానికంటే ఎక్కువగా కనిపిస్తోంది. అనిల్ రావిపూడి సక్సెస్ ట్రాక్ అలాగే వెంకటేష్ ఫ్యామిలీ సెంటిమెంట్ బాగా కలిసొచ్చే అవకాశం అయితే ఉంది. ఇక ఆంధ్రప్రదేశ్‌లోని పలు ప్రాంతాల్లో అడ్వాన్స్ బుకింగ్స్ ఒక్కొక్కటిగా ఓపెన్ అవుతుండగానే టిక్కెట్లు వేగంగా అమ్ముడవుతున్నాయి. సినిమాపై ఉన్న ఆసక్తి కారణంగా బుకింగ్స్ మొదలైనప్పటి నుండి థియేటర్లు హౌస్‌ఫుల్ అవుతున్నాయి. ఇప్పటివరకు పూర్తి స్థాయి బుకింగ్స్ ఓపెన్ కాకపోయినప్పటికీ, సినిమా హడావుడి అద్భుతంగా కొనసాగుతోంది. ముఖ్యంగా బుక్ మై షోలో గంటకు గంటకు సంక్రాంతికి వస్తున్నాం ట్రెండింగ్‌లో నిలుస్తుండటం విశేషం. ఇది ప్రేక్షకులు సినిమాను ఎంతగానో ఎదురు చూస్తున్నారనే అంశాన్ని స్పష్టంగా రుజువు చేస్తోంది. సినిమాపై ఉన్న ఈ క్రేజ్‌ను దృష్టిలో ఉంచుకుని, థియేటర్ యజమానులు ఎక్కువ షోల ప్లాన్ చేయడానికి సిద్ధమవుతున్నారు. సంక్రాంతి పండుగ సీజన్ వినోదానికి ఎంతో ప్రాధాన్యత ఉన్నందున, ఫ్యామిలీ ఆడియెన్స్ కూడా పెద్ద సంఖ్యలో థియేటర్లకు వచ్చే అవకాశముంది. ఇంతకుముందు వెంకీ - అనిల్ సినిమాలకు వచ్చిన స్పందనను దృష్టిలో ఉంచుకుని, ఈ సినిమా భారీ వసూళ్లు సాధించే అవకాశం ఉందని ట్రేడ్ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. ప్రీ-రిలీజ్ బిజినెస్ కూడా సినిమాపై ఉన్న అంచనాలను సూచిస్తోంది. 50 కోట్ల కంటే తక్కువ బ్రేక్ ఈవెన్ తో ఈ సిమిమా మార్కెట్ లోకి రానుంది. డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌లు, శాటిలైట్ హక్కుల ద్వారా కూడా చిత్ర బృందం మంచి ఆదాయాన్ని సాధించిందని సమాచారం. ఈ క్రేజ్ కొనసాగితే, తొలి రోజునే వసూళ్ల పరంగా కొత్త రికార్డులు నెలకొల్పడం ఖాయం. సంక్రాంతి ఫెస్టివల్ సీజన్ సినిమాకు గోల్డెన్ టైమ్. అయితే, ఈసారి విడుదలవుతున్న సంక్రాంతికి వస్తున్నాం చిత్రం కథ, మ్యూజిక్, నటనలతో ప్రేక్షకులను మరింతగా ఆకట్టుకునేలా ఉంది. సినిమాలోని ఎమోషనల్ కంటెంట్, కామెడీ ఫ్యామిలీ ఆడియెన్స్‌ను థియేటర్లకు రప్పించే అవకాశం ఎక్కువ. మరి బాక్సాఫీస్ వద్ద ఎలాంటి రికార్డులు క్రియేట్ అవుతాయో చూడాలి.

# సంక్రాంతికి వస్తున్నాం బుకింగ్స్‌తో హీటెక్కించేలా..

Printed, Published and Owner by K PRAVEEN KUMAR, Printed at M R P Publications, #6-3-1880,Vanasthalipuram,Ranga Reddy(Dist),Hyderabad, Telangana 500070. Published at H.NO. 2-50, Shankar palli, Ranga Reddy, Hyderabad, Telangana 501203. Editor : K PRAVEEN KUMAR. Phone number 9177920459 , email : prajakshetram1@gmail.com , https://prajakshetram.in , RNI NO. TELTEL/12330